మనం కర్నూలు

శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 16

జలం.. గరళం



- తాగునీటితో కోట్ల రూపాయల వ్యాపారం
- అనుమతులు లేని మినరల్ నీటి ప్లాంట్లు
- పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్లాంట్లు
- అనారోగ్యాలతో పట్టణ ప్రజలు

ఆత్మకూరు, 04 జనవరి (మనం న్యూస్) : సమస్త జీవ కోటికి ఆహారం తో పాటు జలం(మంచి నీరు) కుడా చాలా అవసరం. ప్రతి ప్రాణి శరీరం లో నీటి శాతమే అధికంగా ఉంటుంది. మారుతు న్న జీవన శైలి, మనిషి ధనార్జనే ధ్యేయంగా ఉండడంతో జలం వ్యాపార అస్త్రంగా మారింది. దీంతో శుద్ధజలం.. మినరల్ వాటర్ పేరుతో పుట్టగోడు గుల్లా వాటర్ ప్లాంట్లు వెలిశాయి. ఇందులో వస్తున్న నీరు మంచినీరా? లే దా? అన్నది ప్రశ్నార్థకంగా మారుతుంది. మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో యజమానులు లక్షల రూపాయలను వెనకేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో చెడగాట మాడుతున్న సంఘటన చోటు చేసుకుంది.

త్రాగునీటి వ్యాపారం ..

ఆత్మకూరు పట్టణంలో మంచినీటి వ్యాపారం జోరుగా సాగుతుంది. శుద్ధజలం, మినరల్ వాటర్ పేర్లతో 20 లీటర్ల మంచి నీటి క్యాను 2 రూపాయల నుండి 10 రూపాయలు వేసవిలో 15 రూ. నుండి 20 రూ. వరకు వసూలు చేస్తున్నారు. ఆటోలలో నీటి ట్యాంకులను ఏర్పాటు చేసి పట్టణంలో వీధుల వెంట, గ్రామీణ ప్రాంతాలకు సైతం మినరల్ వాటర్ పేరుతో జోరుగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ మినరల్ వాటర్ శుద్ధజలమేనా? అన్న ప్రశ్నలు జవాబు లేని ప్రశ్నలుగానే మిగిలి పోతున్నాయి. 50 వేల జనాభా కలిగిన ఆత్మకూరు పట్టణంలో సుమారు 50 శుద్ధజల కేంద్రాలు ఉన్నట్లు తెలుస్తుంది. పట్టణంలోని నంద్యాల మలుపు సమీపంలో ఓ వ్యక్తి కూలింగ్ మినర ల్ వాటర్ ప్లాంటును నెలకోల్పి లక్షల రూపాయలను ఆర్జించడం జరుగుతుంది. సంవత్సరానికి కోట్ల రూపాయల టర్నోవర్ జరగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పాత బస్టాండ్ సమీపంలో ఉన్న నగర పంచాయితీ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న నీటి ట్యాంకు నుండి నీటిని తీసుకుని డాక్టర్ వాటర్ పేరుతో శుద్ధజలం అమ్మకం చేస్తున్నారు.



పట్టణంలో అనుమతులు లేని మినరల్ వాటర్ పాంట్లు

అనుమతులు లేని నీటి ప్లాంట్లు..

జీవానాధారమైన నీటి ప్లాంటును నెలకోల్పాలంటే జిల్లా చిన్న తరహా పరిశ్రమల అధికారుల నుండి అనుమతి పొందాలి. అలాగే కాలుష్య నియంత్రణ సర్టిఫికేటు ఉండాలి. గ్రామ పంచాయితీ లేదా నగర పంచాయితీల

మిగతా 2లో...

రైల్వేగేటుకు
వందేళ్ల నిరీక్షణ..!

పట్టించుకోని రైల్వే అధికారులు • బుట్టదాఖలైన పాలకుల హామీలు • ఇబ్బందుల్లో పీకలబెట్ట గ్రామస్తులు



ట్రాక్‌ను దాటుకుంటూ గ్రామంలోకి వెళ్లున్న ఎమ్మెల్యే (ఫైల్)



రైల్వేట్రాక్‌ను దాటుతున్న వికలాంగురాలు

పెద్దకడబూరు, జనవరి04 (మనంన్యూస్): ఆ గ్రామానికి వెళ్లాలంటే ఎంత పెద్ద భూస్వామైనా.. ప్రజాప్రతినిధులైనా... అధికారులైనా రైలు పట్టాలను దాటి నడుచుకుంటూ గ్రామంలోకి వెళ్లాల్సిందే. రైల్వేగేటు కోసం ఆ గ్రామస్తులు వందేళ్లకు పైగా నిరీక్షిస్తున్నారు. పాలకుల హామీలు నీటి మూటలైయ్యాడనడానికి ఇదో నిదర్శనం. ఈ ఆధునిక యుగంలో ఫ్లైవర్ బ్రిడ్జిలు, నదులపై వంతెనలను ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాలను కల్పిస్తున్న నేపథ్యంలో

మిగతా 2లో...

అంగరంగ వైభవంగా నీలకంఠేశ్వరుని మహా రథోత్సవం



సెంటర్‌స్పెడ్‌లో..



మీ జన్మభూమి.. మాకొద్దు..

బహిష్కరించిన గ్రామ ప్రజలు.. యంపిపి హామీతో శాంతించిన ప్రజలు..

దేవనకొండ జనవరి 04 మనం న్యూస్: గ్రామాలలో ఉండే ప్రజల అవసరాలను తెలుసుకొని గ్రామాలలోనే పరిష్కరించి కొన్ని విడతలుగా అధికారులు పరిష్కరించే విధంగా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ఐరన్‌బండ గ్రామ ప్రజలు భహిష్కరించడం జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో బాగంగా గురువారం ఐరన్‌బండ గ్రామంలో కొనసాగించడానికి డిప్యూటి తహశీల్దార్,ఇఒఆర్‌డి టీం బయలు దేరింది.అయితే గ్రామంలో ముందుగానే ఆవేశంతో ఉన్న గ్రామ ప్రజలు అధికారుల బృందం గ్రామానికి చేరుకొని కార్యక్రమాన్ని

మిగతా 2లో...



అధికారులతో వాగ్వివాదం చేస్తున్న ప్రజలు

మీ జన్మభూమి.. మాకొద్దు..

(మొదటి పేజీ తరువాయి)



పశుగ్రాసం పెంచిన రైతుతో డిపిఓ పార్వతమ్మ

ప్రారంభిస్తున్న సమయంలో అధికారులతో వాగ్వివాదానికి దిగి మా గ్రామానికి నాయకులు కాని అధికారులు కాని చేసిందేమి లేదని అలాంటప్పుడు మా గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు అవసరమా అంటూ ఆగ్రహించి మీ జన్మభూమి మాకొద్దంటూ బహిష్కరించారు.ఓ దశలో అధికారులు తిరుగు పయణించే దశలో ఆలస్యంగా కార్యక్రమానికి చేరుకున్న మండల యంపిపి రామచంద్ర నాయుడు జోక్యం చేసుకొని గ్రామంలోని సమస్యలను సంబందిత అదికారులు,జిల్లా నాయకులతో మాట్లాడి పరిష్కరిస్తానని హమీ ఇవ్వడంతో జన్మభూమి కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా కొనసాగించి ముగించారు.

గ్రామాలలో పశుగ్రాసం పెంచుకోండి: డిపిఓ


మండల పరిదిలోని గ్రామాలలో పశుగ్రాసాన్ని పెంచుకొని పశు భద్రతను కాపాడుకోండని జిల్లా పంచాయతీ అధికారి పార్వతమ్మ అన్నారు.జన్మభూమి కార్యక్రమంలో బాగంగా గురువారం మండల పరిదిలోని కరివేముల,గ్రామంలో గ్రామ సర్పంచ్ హుశేన్ బీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సరైన వర్షాలు లేకపోవడంతో గ్రామాలలోని రైతులు వారి పశువులకు మేత లేక పశువులను అమ్ముకొని కుటుంబ సభ్యులతో వలసలు వెళ్లడం జరుగుతుందన్నారు.

కాబట్టి ఇలాంటి పరిమాణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామాలలో బోరు ఉన్న పొలాల రైతులకు పశుగ్రాసం పెంచుకొనేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు.ఈ పశుగ్రాసాన్ని పెంచుకొని ఒక కేజి పచ్చ గడ్డిని ఒక రూపాయికే విక్రయించడం జరుగుతుందన్నారు.దీంతో గ్రామాలలోని పశువులకు భద్రత దొరుకుతుందనా వారు హామీ ఇచ్చారు.కావున గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.అనంతరం గ్రామ ప్రజలు తమ గ్రామంలో విఆర్ఓ మరియు పంచాయతీ కార్యదర్శి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ అర్జీ ద్వారా కరివేముల గ్రామ విఆర్ఓ పంచాయతీ కార్యదర్శిపై జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్ ఆయా శాఖ మండల అధికారులు గ్రామా నాయకులు గిడ్డయ్య గౌడ్ బడెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ఆత్మకూరు, జనవరి 04 (మనం న్యూస్) : సిద్దాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఈ నెల 7 న విచ్చేయుచున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సభ ఏర్పాట్లను గురువారం జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. సిద్దాపురం చెరువు సమీపంలో సభా మండపం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపేందుకు ఏర్పాట్లు, ముఖ్య అతిథుల వాహనాలు నిలుపు స్థలం, ప్రజాసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు, మహిళలు, పురుషులు సభలో కూర్చొనే విధంగా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సిద్దాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ ప్రదేశం నల్లమల అటవీ పరిసర ప్రాంతం కావడంతో భద్రత, ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని అధికారులకు సూచించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి లోటు లేకుండా, అంతరాయం ఏర్పడకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిపేందుకు వేదికను ఏర్పాటు చేసే విధానంపై జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కృష్ణా రెడ్డి సభ జరిగే స్థలాన్ని పరిశీలించారు.

జలం.. గరళం



పట్టణంలో అనుమతులు లేని మినరల్ వాటర్



(మొదటి పేజీ తరువాయి)

నుండి అనుమతి పొంది ఉండాలి. శుద్ధజలం ప్లాంటుకు వినియోగిస్తున్న నీటిని అధికారుల చేత పరీక్షలు జరిపించి అనుమతి పొందాలి. శుద్ధజలం నిల్వ ఉంచితే నీరు చెడిపోకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారుల చేత ధృవీకరణ పత్రం పొంది ఉండాలి. చివరగా ఈ నీరు 6.5 నుండి 8.5 పిహెచ్ కలిగి ఉందని ఈ నీటిని త్రాగడం వల్ల ఎలాంటి అనారోగ్యాలకు గురికారని భారత ప్రభుత్వం చేత ఐఎస్ఐ మార్కును కలిగి ఉండాలి. ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్న శుద్ధజలం ప్లాంట్‌లకు ఇలా అనుమతులు ఉన్నాయో? లేదో? అధికారులే నిగ్గు తేల్చాల్సివుంది.

అనారోగ్యాలతో పట్టణ ప్రజలు ..

నగర పంచాయితీ సరఫరా చేస్తున్న జలం త్రాగేందుకు అనుకూలంగా లేకపోవడంతో ప్రజలు విధి లేని పరిస్థితుల్లో శుద్ధజలంపై ఆధారపడాల్సి వస్తుంది. ఈ దుస్థితి 6 సంవత్సరాల నుండి నెలకొంది. శుద్ధజలం పేరుతో ''ఆ'' శుద్ధజలం అమ్మకం సాగిస్తున్న ప్లాంట్‌ల దగ్గర కొనుగోలు చేసిన నీటితో ప్రజలు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుస్తుంది. ప్రధానంగా నీటి వల్ల కలిగే వ్యాధులకు ప్రజలు గురవుతున్నారు. మలేరియా, టైఫాయిడ్, భోదకాలు, కలరా, కీళ్ళ నోప్పులు, కీళ్ళ వాపులు, పసిరికలు (కామెర్లు), జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాదులు, హెపటైటిస్, బిపి, మానసిక ఒత్తిడి వంటి 45 రకాల వ్యాధులు కలుషిత నీరు సేవించడం వల్ల కలుగుతాయని వైద్యులు వివరిస్తున్నారు.

నిర్లక్ష్యంలో అధికారులు..

పట్టణంలో మంచి నీటి వ్యాపారం జోరుగా సాగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. వెలుగోడు రిజర్వాయర్ నుండి ఆత్మకూరుకు మంచినీటి, నిత్యవసర నీటి సరఫరా చేసేందుకు సుమారు 20 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది. అయితే ఈ నీరు ప్రజలు త్రాగేందుకు అనుకూలంగా లేకపోవడంతో వాటర్ ప్లాంట్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. నగర పంచాయితీ అధికారులు, నీటి ప్లాంట్‌ల యజమానుల మధ్య జరిగిన ఒప్పందమా? లేక ఇతర కార ణాలేవైనా ఉన్నాయా? అన్నది జవాబు లేని ప్రశ్నగా మారింది.

అధికారుల నిర్లక్ష్యం, నీటి ప్లాంట్‌ల యజమానుల ధనదాహం వల్ల ప్రజలు బలవు తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మంచి నీటి వ్యాపారానికి చరమ గీతం పాడి నగర పంచాయితీ మంచి నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నగర పంచాయితీ మంచినీటి ప్లాంట్లకు అనుమతులు ఇవ్వలేదు



పట్టణంలో నిర్వహిస్తున్న శుద్ధజలం (మంచి నీరు) ప్లాంట్‌లకు నగర పంచాయితీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని కమీషనర్ రమేష్ బాబు స్పష్టం చేశారు. నిబంధలకు విరుద్దంగా నిర్వహిస్తున్న మంచి నీటి ప్లాంట్‌లను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

– కమీషనర్ రమేష్ బాబు

రైల్వేగేటుకు వందేళ్ల నిరీక్షణ..!




అతికష్టం మీద వాహనాన్ని ట్రాక్‌ను దాటిస్తున్న దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్ల తరబడి రైల్వేగేటు కోసం నిరీక్షించిన ఆ గ్రామస్తులకు ఆశ నిరాశగానే మిగిలిపోతున్నది. దీంతో వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. మండలపరిధిలోని పీకలబెట్ట గ్రామస్తులు రైల్వేగేటు ఏర్పాటు కోసం శతాబ్దంకు పైగా ఎదురు చూస్తున్నారు. గ్రామంలో 600 మంది జనాభా నివసిస్తున్నారు. గ్రామసమీపంలో నుంచి చెన్నై-ముంబాయి రైల్వేలైన్ వెళ్తున్నది. ఈ రైల్వేలైన్‌ను 1888 సంవత్సరంలో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ గేటు కష్టాలు మొదలైనట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలోకి వెళ్లాలంటే ఈ రైల్వేట్రాక్‌ను దాటి వెళ్లాల్సిందే. అదే వాహనాలు గ్రామంలోకి వెళ్లాలంటే రైల్వేట్రాక్ వెంబడి గవిగట్టు గ్రామం వైపు రెండు కిలోమీటర్లు దూరం వెళ్లి రైల్వేబ్రిడ్జి కింద వెళ్లాల్సి ఉంది. వర్షాకాలంలో ఇది కూడా సాధ్యపడదు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను గ్రామంలోకి తీసుకెళ్లాలన్నా.. మార్కెట్టుకు తరలించాలన్నా వీపుపై రైల్వేలైన్ ఇవతలకు మోయాల్సిందే. అత్యవసర సమయాల్లో గ్రామస్తుల పరిస్థితి మరీ దారుణం. గ్రామంలోకి ఎలాంటి వాహనం రాకపోవడంతో రైల్వేట్రాక్ ఇవతలకు రోగులను మోసుకు రావాల్సిందే. గేటు దాటుతున్న సమయా ల్లో ప్రమాదాల జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. పాలకులు ఎన్నికలప్పుడు రైల్వే గేటును ఏర్పాటు చేస్తామని హామీలివ్వడం, ఆ తరువాత మరిచిపోవడం పరిపాటైందని గ్రామస్తు లు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. ఇప్పటికైనా రైల్వే అధికారులు, పాలకులు స్పందించి పీకలబెట్ట గ్రామానికి రైల్వే గేటును ఏర్పాటు చేసి గ్రామస్తుల కష్టాలను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరుతున్నారు.


మా కష్టాలు వర్ణాణాతీతం



గ్రామంలోకి ఎలాంటి వాహనాలు రావు. రైతులు పండించిన పంటలను తీసుకెళ్లాలన్నా, మార్కెట్‌కు తరలించాలన్నా పంట సరుకులను ట్రాక్ వరకు మోయా ల్సిందే. ఆ సమయంలో మా కష్టాలు వర్ణాణాతీతం.

-రామిరెడ్డి(రైతు)

ప్రమాదాలు జరిగితే అంతే



గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, రోగులను అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తరలించే సమయాల్లో పరిస్థితి దారుణంగా ఉంటుంది. గ్రామంలో ముగ్గురు గర్భవతులకు సకాలంలో వైద్యం అందక చనిపోయారు. అదే గేటు ఉంటే మా కష్టాలు తొలగుతాయి.

-అంజినమ్మ

హామీలకే పరిమితమైనాయి




గ్రామ సమీపంలో రైల్వేగేటును ఏర్పాటు చేస్తామని నాయకులు ఎన్నికలప్పుడు.. అధికారులు గ్రామంలో పర్యటించినప్పుడు హామీలను ఇవ్వడం వరకే పరిమితమైనాయి. ఆచరణ మాత్రం శూన్యం.

-మూలింటి ఈరన్న(మాజీ సర్పంచు)

అభాసుపాలవుతున్న సమాచార హక్కు చట్టం

ప్యాపిలి, జనవరి 04, మనం న్యూస్ : మండల కేంద్రమైన ప్యాపిలిలోని ప్రభుత్వ కార్యాయాల్లో సమాచార హక్కు చట్టం అమలుకు నోచుకోక అబాసు పాలవుతుంది. తమ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల వివరాలు, వారి అర్హతలను తెలియజేస్తూ కార్యాలయాల ముఖ ద్వారాల వద్ద సమాచార హక్కు చట్టాన్ని తెలియజేసే బోర్డును ఏర్పాటు చేయాలి. బోర్డులను ఏర్పాటు చేశారే గాని అందులో వివరాలను పొందుపరచడం లేదు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివరాలు లేని బోర్డు

ఏ ప్రభుత్వ శాఖకు ఏ అధికారో తెలియక అక్షర జ్ఞానం లేని వారు, సుధూర ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చే వారు ఇబ్బందులకు గురవుతున్నారు.

జిల్లా సమాచార హక్కు చట్టం చైర్మన్ అయిన కలెక్టర్ స్పందించి ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉద్యోగుల వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వేడుకలు





సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప

ఆస్పరి, జనవరి 04, మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కారుమంచి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దేవపాల్ ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప మాట్లాడుతూ ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని, చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదు అని ఆచరించిన గొప్ప వ్యక్తి అన్నారు. ముఖ్యంగా బాలికలకు విద్యా, సాంఘిక దురాచారాలనుండి బయట పడేసిందన్నారు. జిల్లా కార్యదర్శి హనమంతు మాట్లాడుతూ బాలికల విద్య కోసం, స్త్రీల జనోద్ధారణ, అంటరానితన నిర్మూలన కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ సమావేశంలో కారుమంచి హై స్కూల్ హెడ్ మాస్టర్ రూప్సీ లక్ష్మిబాయి, మునుగుందం, జ్యోతిర్మయి, యూటీఎఫ్ నాయకులు జయపాల్, రాజు, మురళి,రగయ్య, పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే టీడీపీకే పట్టం కట్టండి

పెద్దకడబూరు, జనవరి04 (మనంన్యూస్):- రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగి అభివృద్ధి జరగాలంటే టీడీపీకే మళ్లీ పట్టం కట్టాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.గురువారం మండలపరిధిలోని గవిగట్టు గ్రామంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అందుకే మారుమూల గ్రామమైన గవిగట్టును వచ్చానన్నారు. మంత్రాలయం ఇంఛార్జి తిక్కారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి



పొదుపు మహిళలకు రుణ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

అభివృద్ధికి పాటుపడుతున్నాడని కావున వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. గ్రామంలో తాగునీటి కోసం తిక్కారెడ్డి తన స్వంతంగా రూ 5 లక్షలను ఇస్తున్నానని,అలాగే రోడ్ల మరమ్మత్తులకు నియోజకవర్గ అభివృద్ధి నిధులలో రూ15లక్షలను ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పొదుపు మహిళలకు వడ్డీలేని రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్‌రావు,ఏపీఎం పుష్పావతి, ఏఈలు గోవిందు,వేణుగోపాల్ ,నాయకులు మం జునాథ్, సర్పంచ్ లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం వాసులకు శుద్ధ జలాన్ని పంపిణి చేయండి

కౌతాళం జనవరి4 (మనం న్యూస్): మేజర్ పంచాయతి అయిన కౌతాళం వాసులకు పంచాయతి అధికారులు శుద్ధ జలాన్ని పంపిణి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాజానగర్‌లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి ప్రస్తుతం తాగు నీరు సరఫరా అవుతున్నాయి. అయితే పర్యవేక్షణ లోపం పైప్ లైన్ల లీకేజి వంటి కారణాలతో తాగు నీరు రంగు మారి పురుగులు వ్యర్థపదార్థాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. పేరుకేమో శుద్ధ జలాన్ని అందిస్తామని పాలకులు,అధికారులు తెలుపుతున్నా ప్రజలకు మాత్రం స్వచ్ఛ నీరు అందడం లేదు. ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతి అధికారుల దృష్టికి తీసుకునిపోయినా ప్రయోజనం



మాత్రం శూన్యం. ఫిల్టర్‌బెడ్లు ఉన్నా నీరు మాత్రం కలుషితంగా వస్తున్నాయని ఇలాంటి నీటిని సేవించడం వల్ల అనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత పంచాయతి పాలకులు,అధికారులు స్పందించి శుద్ధ జలాన్ని పంపిణి చేయాలని కౌతాళం వాసులు కోరుతున్నారు.



నీళ్లలో వస్తున్న వ్యర్థ పదార్థాలు

కౌతాళంలో బైక్ చోరీ



కౌతాళం జనవరి4 (మనం న్యూస్): మండల కేంద్రమైన కౌతాళం లోని మెయిన్ బజార్‌లో గురువారం తెల్లవారుజామున దొంగలు బైక్‌ను చోరీ చేశారు. పాత బస్టాండు ప్రధాన వీధిలో మొత్తం 3 బైక్‌లను చోరికి ప్రయత్నించగా చివరికి ఏపి 21 ఏఎస్ 1044 హొండా షైన్ బండిని దొంగలు చోరీ చేసి తీసుకొని వెళ్లారు. మిగిలిన రెండు బైక్‌లను చోరీకి ప్రయత్నించి విఫలం అయ్యారు. గతంలోను ఆయా ఏరియాలలో రెండు బైక్‌లు చోరీకి గురికావడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. సిసి కెమెరాలో ముగ్గురు దొంగలు బైక్‌ను చోరీ చేసినట్లుగా రికార్డయింది. చోరీ ఘటనపై సమగ్రంగా విచారణ చేస్తామని ఎస్సై సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



తుగ్గలి, జనవరి4 (మనం న్యూస్): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటిచూపు లోపంతో బాధపడుతున్న ఉదయభారత్, సుదర్శన్, సుధాకర్, ముని, రంగడు, కావేరి అనే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వారి విద్యాభివృద్ధి కోసం పాటు పడుతున్నామన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని గొప్పవారు కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కంటి వైద్య నిపుణుల షేక్షావలి, ఉపాధ్యా యులు జాకీర్‌హుసేన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాండవగల్లులో జరిగే జన్మభూమిని బహిష్కరిస్తాం



ఆదోనిరూరల్ జనవరి4 (మనం న్యూస్): 6వ తేదిన పాండవగల్లులో జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు తాహేర్‌వలి అన్నారు. గురువారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఉపాధి పెండింగ్ వేతనాలు, పింఛన్లు హౌసింగ్ బిల్లులు గత ఏడాది పంటనష్ట పరిహారం, ఆక్రమణకు గురైన పెద్ద చెరువు విషయాలపై చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఇస్మాయిల్, మూకయ్య, రాందాసు, గోపాల్, ఈరన్న, రాములు, ఉసేని, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



తుగ్గలి, జనవరి4 (మనం న్యూస్): జన్మభూమి మాఊరు కార్యక్రమంలో రాంకొండ, ననుసురాళ్ల గ్రామాలలో గురువారము నిర్వహించిన 5వ విడత జన్మభూమిలో చేపట్టిన ఉచిత వైద్యశిబిరం ద్వారా ప్రజల కు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యాధికారి రాజేశ్వరి తెలిపారు. ఇందులో భాగంగా పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఉస్మాన్ బాషా, సూపర్‌వైజర్స్ మోహన్, వరలక్ష్మి, ఏయన్‌ఎం వన్నూర్‌బాషా, శకుంతల, రేఖా ఆరోగ్యమిత్ర కాశీం మరియ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

కోటలో కొనసాగుతున్న తవ్వకాలు

తుగ్గలి, జనవరి4 (మనం న్యూస్): గుప్త నిధుల కోసం గత 23 రోజులుగా చెన్నంపల్లి కోటలో అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతునే ఉన్నాయి. ప్రజల నుండి ఏంత వ్యతిరేకత వచ్చినా తవ్వకాలను ఆపడంలేదు. కోటలో ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలను చేపట్టడమే కాక కోట బురుజులను సెతం వదలడం లేదు. నిధి నిక్షేపాలను వెలికి తీసే వరకు కోట తవ్వకాలను ఎన్ని రోజులైనా చేపడుతామని అధికారులు తెల్చిచెప్పడం విశేషం. తవ్వకాలను మైనింగ్ ఏడి నటరాజన్, ఆదోని ఆర్డీఓ ఈశ్వర్, తహశీల్దార్ గోపాల్‌రావ్, సిఐ విక్రమసింహా, ఎస్ఐ నజీర్‌అహ్మద్, వీఆర్ఓ కాశీరంగస్వామి పర్యవేక్షిస్తున్నారు.

నేడు డిప్యూటీ సియం కెయి రాక

తుగ్గలి, జనవరి4 (మనం న్యూస్): జన్మభూమి మాఊరు కార్య క్రమంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి రాం పల్లి, బొందిమడుగుల గ్రామాలకు వస్తున్నట్లు అధికార వర్గాలు తెలి పాయి.ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ,నియోజక వర్గ ఇన్‌చార్జి కెయి శ్యామ్‌బాబు, పలువురు టీడీపీ నాయకులు, వివిధ శా ఖల జిల్లా,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొంటారన్నారు

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్



అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి

కౌతాళం జనవరి4 (మనం న్యూస్): మండల కేంద్ర మైన కౌతా ళంలోని పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి కౌన్సి లింగ్ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకొని వెళి గే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. డ్రైవర్లందరికి తప్ప నిసరిగా లైసెన్సులు ఉండాలని, మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే సురక్షితంగా గమ్య స్థానాలను చేర వచ్చన్నారు. ప్రమాదాలను నివారించడానికి అందరూ కృషి చేద్దామన్నారు. నిబంధనలను పాటిం చని డ్రైవర్లపై కేసులు నమోదు చేసి ఆటోలను సీజ్ చేస్తామన్నారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకోవాలి



తుగ్గలి,జనవరి4 (మనం న్యూస్): గ్రామాలలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించుకోవాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు నరసింహారెడ్డి, వీఆర్ఓ నాగేంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారము ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించుకోవాలని కోరుతూ గ్రామంలో విద్యార్థులచే ర్యాలీని నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడు తూ ఆరు బయట మలవిసర్జన ద్వారా గ్రామంలో అంటు వ్యాధులు ప్రభల తాయని తద్వారా తమ ఇంటి వద్దనే మరుగుదొడ్డను నిర్మించు కోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో జాకీర్ హుసెన్ పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి 10వేలు విరాళం

కౌతాళం జనవరి4 (మనం న్యూస్): మండల పరిధిలోని రౌడూ రు గ్రామంలో మసీదు నిర్మాణానికి గురువారం టిడిపి జిల్లా కార్యదర్శి పొంకుర్తి శ్రీనివాసరెడ్డి 10వేలను విరాళంగా ఇచ్చారు. విరాళం మొత్త న్ని మసీదు నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాలు, మసీదులు, చర్చీల అభివృద్ధికి తిక్కారెడ్డి కుటుంబం ఎల్లవేళలా సహాయ సహకా రాలు అందిస్తుందన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో కలిసికట్టుగా ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగ య్య, మాజి ట్రస్టుబోర్డు ఛైర్మెన్ చెన్నబసప్ప, సింగిల్‌విండో ఉపాధ్య క్షులు వెంకటపతిరాజు, తెలుగుయువత జిల్లా కార్యదర్శి సురేష్ నాయుడు, గ్రామ సర్పంచ్ వీరేష్, గ్రామ నాయకులు బుడదొడ్డి, ఆలీసాబ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసమే జన్మభూమి మాఊరు

తుగ్గలి, జనవరి4 (మనం న్యూస్): జన్మభూమి మాఊరు కార్య క్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నోడల్ అధికారి చెన్నయ్య అన్నారు. గురువారము రాంకొండ, నునుసురాళ్ల గ్రామా లలో ఆ గ్రామాల సర్పంచులు రాజేష్, లక్ష్మినారాయణ అధ్యక్షతన 5వవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించడంతో పాటు అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులను, పింఛన్లను అర్హులైన లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వెంకటలక్ష్మి, యంఇఓ రామా వెంకటేశ్వర్లు,తో పాటు పలు శాఖల అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైల్వేగేటు తప్ప...మాకే పథకాలు వద్దు..!

పెద్దకడబూరు, జనవరి 04 (మనంన్యూస్):- రైల్వేగేటు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పట్టించుకునే నాథుడే లేడని ....మా గ్రామానికి, మాకు ఏపథకాలు వద్దు రైల్వేగేటు మాత్రమే కావా లని మండలపరిధిలోని పీకలబెట్ట గ్రామస్తులు గురువారం నిరసన తెలిపారు. జన్మభూమి కార్య క్రమంకు ఎవ్వరూ వెళ్లకుండా గ్రామసమీపంలోని రైల్వేలైన్ వద్ద పెద్ద ఎత్తున చేరుకుని మండల ప్రత్యేక అధికారి రమేష్‌రెడ్డిని,టీడీపీ జిల్లా కార్య దర్శి రమాకాంతరెడ్డి,మండల కన్వీనర్ ఈరన్నల ను అడ్డుకుని నిలదీశారు. గ్రామంలో దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంకు సైతం ఎవ్వరూ వెళ్లకపోవడంతో బోసిపోయింది.దీంతో అధికారులు గాలి కబుర్లు చెప్పుకుంటూ టైపాస్ చేశారు.ఈ సందర్బంగా గ్రామస్తులు ఈరన్న, మూకయ్య, మూకిరెడ్డి, లక్ష్మి, అంజినమ్మ, రామిరెడ్డిలు మాట్లా డుతూ వందల ఏళ్లగా రైల్వేగేటు కోసం నాయకు లు,అధికారుల చుట్టు తిరిగి అలిసిపోయా మన్నా



ప్రత్యేక అధికారిని,దేశం నాయకులను అడ్డుకుని నిరసన తెలుపుతున్న పీకలబెట్ట గ్రామస్తులు



గ్రామస్తులు రాకపోవడంతో వెలవెలబోతున్న జన్మభూమి కార్యక్రమం

రు. ఎవ్వరూ మా గోడును పట్టించుకోకపోగా మా యమాటలతో మోసం చేస్తు వస్తున్నారని ఆరో పించారు. ఇక ఏ అధికారులు,ఏ పార్టీ నాయకుల మాయ మాటలను నమ్మే ప్రసక్తిలేదని కావున రైల్వేగేటును ఏర్పాటు చేసిన నాడే గ్రామంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వచ్చేదని భీష్మిం చారు. అయితే అప్పుడే జన్మభూమి కార్యక్రమంకు వచ్చిన సెట్కూరు సీఈఓ,నియోజకవర్గ అభివృద్ధి అధికారి సుధాకర్‌రెడ్డిని సైతం అడ్డుకుని నిరసన తెలిపారు. మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామి ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

ఆటో డ్రైవర్లతో చలగాటం ఆడుతున్న పోలీస్ శాఖ

- ఈచలాన ఫైన్లను రద్దు చేయాలని డిమాండ్
- రక్షణ ఆటో మరియు ఫోర్‌వీల్లర్ జిల్లా అధ్యక్షుడు యు. సుంకన్న

కర్నూలు, (ఎన్టీఆర్ సర్కిల్)మనం న్యూస్: ఈచలాన ఫైన్లను రద్దు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని, రక్షణ ఆటో మరియు ఫోర్‌వీల్లర్ సంఘం జిల్లా అధ్యక్షుడు యు.సుంకన్న అధ్వర్యం లో గురువారం కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ రంగ య్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది నిరుద్యోగులు ఎన్నో ఉన్నత చదువులు చదువుకొని



ఉద్యోగాలు రాకా..! కుటుంబాన్ని పోషించుకొను టకు వారు ఈ ఆటో రంగన్ని ఎన్నుకోవటంలో కుటుంబాన్ని పోషించుకోనటుకు అనుకులంగా వుంటుందని వారు పిల్లలను, కుటుంబాన్ని పోషించుకొనగల్గినటువంటి అవకాశం ఈ ఆటోరం గలో ఉంటుందని భావించి వారు ఆటో నడుపుకు చుంటే ప్రభుత్వం పోలీస్ శాఖ, రవాణ శాఖ వారు తమ జీవితాలతో ఈ చలనాలు అని రూ. 50 లు అపరాద రుసుము అనే పేరుతో ఆటో కార్మికు లను ఫైన్ల పేరుతో వాల్ల కడుపుకోడతున్నరు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని పలుమార్లు ధర్నాలతో, ర్యాలీలతో కలెక్టర్‌కి కూడా వినతిపత్రమును అందజేసిన ఎవరు ఆటో కార్మికులను ఆదుకొవడంలేదని వారు ఆవేదన వ్యక్తంం చేశారు. ఈ ఆటో ఈచలాన విదానాన్ని రద్దు చేసి, మా అర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచు కోని మా కుటుంబాలను ఆదుకొవాలని వారు ట్రాఫిక్ డిఎస్పీని కోరారు. డిఎస్పి స్పందిస్తు ఆటో కార్మికులకు వేలాది రూపాయలు ఈచాలాన రూపంలో వేయం అని నామమాత్రపు ఫైన్లు మా త్రమే వేస్తామని ఆమన తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కోశాధికారి ఎస్ మోహన్ రక్షణ సంఘం నాయకులు శాలుమియా, నాగేశులు, ఎస్. భాష తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర ర్యాలీ



- మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చెయాలి
- మాదిగ రిజర్వేషన్ సమితి నాయకులు డిమాండ్

కర్నూలు, జనవరి04, మనం న్యూస్: గురు వారం మందకృష్ణ మాదిగ అరెస్టు చెసినందుకు గాను నగరంలోని బుదవారు పెటలో తెలంగాణ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర ర్యాలిని మాదిగ రిజర్వేషన్ సమితి నాయకులు చెపట్టారు, ఈ సంర్బంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చెయాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక హె వస్తే దళితులను ముఖ్య మంత్రి చేస్తాను, కాపాల కుక్కలా వుంటానని నేను ఇచ్చిన మాటను తప్పితే నా తల నరుక్కుంటాను అని ప్రగాల్బన చేసిన కెసిఆర్ ఎందుకు నితల నరుక్కొలేదు వారు అడిగారు. ఎస్సీ వర్గి కరణ చేసి డిల్లీకి తీసుకొని పొనన్న నుఖ్యి మాట తప్పి మంద కృష్ణను అరెస్టుచేయడం అంటే నుఖ్యి రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే, ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదగను అవుతాను అన్న చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను తప్పి మాదిగలను మోసం చేసి తనను ఒడించాలని చూసిన మాలమాహనాడు నాయకులను పక్కన పెట్టుకొని ఎస్సీ వర్గీకరణ చెయకుండా కాలయాపన చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సూరి, రాష్ట్ర నాయకులు విజయ్‌నాయక్, మాదిగ మహిళ సంఘం నాయకులు, ఎంఎంఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుప్పావై సేవ

కర్నూలు, (ఎన్టీఆర్ సర్కిల్), మనం న్యూస్: పాతనగరంలో వన్‌టౌన్ వీది నందు మాలే బాలయ్య సత్రంలో శ్రీశ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంటేశ్వరస్వామి దేవస్థానం నందు ధను ర్మాసంలో భాగంగా గోదా విష్ణు సహస్ర నామ మండలి వ్యవస్థాపకులు మారం నాగరాజు గుప్త అధ్వర్యంలో గురువారం స్వామి వారికి విశేషంగా తిరుప్పావై సేవా నిర్వ హించారు. ఈ సేవలో భా గంగా విష్వక్సేనారాధన వాసుదేవ, పుణ్యాహవాచ నం, ఢక్షబందనధారణ, విశేంగా సంవత్సరమునకు ఒక మారు స్వామికి జరిపేటటువంటి నిత్యోత్స వం, పక్షోత్సవ, మాసోత్సవ, సవంత్సర ఉత్సము లలో జరుగునటువంటి నివేదన, ప్రసాదాలలో, ప్రాయశిత్తము కొరకు స్వామివారికి తిరుప్పావై సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుమల వేద పాఠశాల పండితులు ఎన్ అనంత్‌కుమార్, శ్రీనివాసాచార్యులు హజరై స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేముల జనార్దన్, శివలింగం రవికుమార్, పాలాది సుబ్రమణ్యం , మహేశ్వరెడ్డి, దేవాలయ అర్చకుల సురేష్ శర్మ, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారికి సమర్పించిన ప్రసాదమును వితరణము చేయడం జరిగినది.

రైతు బాంధవుడు చంద్రబాబు నాయుడే

కర్నూలు, (కార్పోరేషన్), మనం న్యూస్ః రైతు బాందవుడు చంద్రబాబు నాయుడే అని మళ్లి ముఖ్యమంత్రి ఆయనే అవుతారని, టీడీపీ కోడుమురు ఇన్‌చార్జి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం స్ధానిక మహేంద్ర షోరుం వద్ద రైతు పధం అమలు భాగంగా నియోజకవర్గనికి చేంది న రైతులకు టాక్టర్లును సబ్సిడి క్రింద ట్రాక్టర్లను పంపిణీ చేశారు. కోడుమూరు నియోజకవర్గానికి చెందిన 53 మంది రైతులకు ఈ ట్రాక్టర్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయ న మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పూర్తి సాహకారం అందిస్తామ న్నారు. ఇప్పటికే 3600 ఫించన్లను మంజూరు



చేశామన్నారు, అర్హులు అయిన ప్రతి ఒక్కరి ఫిచన్లు అందిచాలన్న ఉద్దేశంతో ఈ నెల 11వ తేదిలోపల మరో 2వేల ఫిచన్లను మంజూరు చేసేందకు ముఖ్యమంత్రి హామిఇచ్చారన్నారు. అర్హులైన వారు అందరూ ఆన్‌లైన్‌లో నయోదు చేసుకొవాలన్నారు. రైతులు అందరూ అభివృద్ధి చెందాలన్న అకాంక్షతో సబ్సిడితో కూడిన ట్రాక ర్లను అందజేయడం జరిగిందన్నారు. ట్రాక్టర్ల మంజూరు విషయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ సత్యనారాయ ణ,వ్యవసాయ శాక మంత్రి చంద్రమోహన్‌రెడ్డి ఎంతో సహకరించారని తెలిపారు. నియోజకవ ర్గంలో టీడీపీ ఎంతో బలోపేతంగా వుందన్నా రు. ఈ కార్యక్రమంలో కోడుమూరు, గుడురూ, సి బెలగల్ మండలాల జడ్పీటిసిలు గూడురు నగర పంచాయితీ చైర్మెన్, టీ డీపీ నా యకులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు స బ్సిడి క్రింద ట్రాక్టర్లు పోందిన రైతులు పాల్గొన్నారు.

భీమా కొర్ గావ్‌లో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

- **కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అనంద్‌బాబు**



కలెక్టర ఎదుట ధర్నా చేస్తున్న దళిత నాయకులు

కర్నూలు(ఎన్టీఆర్ సర్కిల్), మనం న్యూస్ః నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు దళితులపై జరిగిన దాడి నిరసనగా నేషనల్ దళిత్ పార్టీ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చెపట్టారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో భీమాకొర్ జనవరి 01న అమరవీరులు అయిన దళితులకు స్మరణ సభలు జరుపుకుంటున్న అగ్రవర్ణాలవారు అదిపత్యం కొసం దళితులపైన దాడి చేయడం హెయమైన చర్య అని, దినికి అనుగునంగా నేషనల్ దళిత్ పార్టీ పిలుపు మేరకు మన దేశంలో దళిత సంఘం అధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నము అని, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అనంద్ బాబు అధ్వర్యంలో ఈ కార్యక్రమం చేశారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి కోన్ని సంవత్సరాలు గడిసినప్పటికి దళితులకు రక్షణ లేకపావడం ఇప్పటికి అనగారిన వర్గాల మాదిరిగానే చూడడం అనునుది చాలా బాదకరం అని, మన రాష్ట్రంలో 35 శాతంపైగా ఉన్న దళతుల జీవితాలలో ఏ ప్రభుత్వం వెలుగు నింపలేక పొతున్నాయి అని విరిన ఒటర్లగా గుర్తిస్తున్నారే తప్ప మనుషులుగా గుర్తించకపొవడం అనేది, ఏరాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయక పొవడం సోచనియం అని ఆయన అన్నారు. ఇంక ఎనేన్నో సమస్యలకు సమాదనం చేప్పడానికి నేషన్ దళిత పార్టీ ఈ నెల 7 వతేదిన ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సభా భవన్ నందు సభ నిర్వహిస్తున్నామిని, ఈ సభ సమావేశానికి జాతీయ అధ్యక్షులు మొగ రాజు రమణయ్య, ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొం టున్నారు అని ఈ సమావేశానికి దళితులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు ఉద్యమ కారుడు ఎన్‌కె. జయన్న తదితర దళిత సంఘం నాయకుల పాల్గొన్నారు.

రూ.50ల చలాన రద్దు చేయాలి

- **సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్**

కర్నూలు, (ఎన్టీఆర్ సర్కిల్), మనం న్యూ స్ః రూ.50ల చలాన రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అధ్వర్యంలో కలెక్టరెట్ ముట్టడి చెపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈచాలానాల పేరతో,స్పె షల్ డ్రైవ్ పేరుతో ఆర్టిఏ అధికారులు పోలీసు అధికారుల వేదింపులను అపాలని, ఎఫ్‌సి లేటు ఫిజ్‌తో ప్రతిరోజు అపరాద రూసుము క్రింద వసులు చేస్తున్న రూ. 50 లను రద్దు చేయలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత పాలక వర్గనికి ఎన్నోసార్లు వినతి పత్రలాను ఇచ్చినప్ప టికి వాటిని పెడదోవన పెట్టి కార్మికులను ఎమాత్రం పట్టించుకొకుండా వుండడం అనేది చాలా చోచనియం అని, ఆదేవిదంగా ఆటో రంగలో కార్మికులగా పనిచేస్తున్న వారు ఎన్నో ఉన్నత చదువులు చదివి, నిరుద్యోగిగా నిలబ డలేక ఆటో రంగాన్ని వారి కుటుంబ పోషన కొసం, పిల్లల చదువుల కొసం ఈ రంగాన్ని ఎన్నుకుంటే ఒక వైపు పోలీస్ యాంత్రంగం, మరోవైపు ర వాణ యంత్రాంగం ఫైన్లపేరుతో ఆటో కార్మికులను భయబ్రాంతులకు గురుచే స్తుందని, ఆటోలను బయటకు తీయాలి అంటే భయపడేవిందంగా పోలీస్ శాఖ వారు చరవా నితో పోటోలు తీసి వేలకు వేల రూపాయాలు అపరాద రుసుముగా విదించడం అనేది చాలా బాదకరం అని ఆయన తెలిపారు. ఈ సందర్బం గా ఆటో కార్మికులు కలెక్టరెట్‌లోకి దూసికెల్లడా



నికి ప్రయత్నం చేయాగా పోలీస్ సిబ్బంది వారిని అడ్డుకోని వారి సమస్యను పిరష్కారం చేసుకొనుటకు వినతిపత్రం రుపంలో చేయాలే తప్ప ఇలాంటి ప్రయత్నలు చెయకుడదు అని వారిని ఒప్పించి జాయింట్ కలెక్టర్‌వద్దకు వినతి పత్రం సమర్పించుటకు అనుమతిని కల్పిస్తామ ని తెలియజేయడంతో ఈ కార్యక్రమాన్ని వర మించుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుల రాధకృష్ణ, విజయ్, మహ్మమద్, కుమార్ తదిత రలు బారి ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత రజతోత్సవ మహాసమాది వేడుకలు



కర్నూలు(ఎన్టీఆర్ సర్కిల్) మనం న్యూస్ః అవధూత రామిరెడ్డి తాత సే వా సమస్ధాన్ కల్లూరు వారి అధ్వర్యలో జనవరి 11 నుండి జనవరి 15 వరకు రజతోత్సవ మహాసమాది వేడుకలు జరుగుతాయని సంస్ధ నిర్వహకులు డాక్టర రామచంద్రరెడ్డి అధ్వర్యలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ శ్రీరామిరెడ్డి తాత సంస్ధానము అనాటి నుండి నేటివరకు దిన దినఅభివృద్ధి చెందుతుందని అనేక సంక్షే మ కార్యక్రమాలు నిర్వహిస్తు తాత నినాదమైన ''నిదానము'' అను వాక్కుకు కట్టుబడి ఈ సంస్ధ ముందుకు సాగుతుందని, తాత మందిర నిర్మాణ అభి వృద్ధి, నిత్య అన్నాధానం గ్రంధాఅవిష్కరణలతో పాటు గ్రామా గ్రామాన రామి రెడ్డి తాత సాముహిక గ్రంధపటనము పూజా బిషేకములు నిర్వహించుట ద్వా రా మారుగ్రామాలలో ఉండే భక్తులు కూడా తాత అనుగ్రహం పొంది, ఎందరు ఎందరో తాత భక్తులు అయి ఆయన అశీసులు పోందుతున్నారు అని, తమ కొరికలు నేర్చుకొనుటకు సంస్ధానము అనేక కార్యక్రమాలు చేపడుతు న్నారు అని ఆయన తెలిపారు. రామిరెడ్డి తాత మహసమాది చేంది 25 సంవ త్సరాలు అయిన సందర్బంగా జనవరి 2017 నుండి ఒక సంవత్సరం పాటు ప్రతి నెల 15 వతేదిన అనాదబాలలకు, వృద్దులకు, దివ్యాంగులకు అన్నాధానం, వస్త్రదానము, ఉచిత వైద్యశిభిరము లు, పాఠశాల విద్యార్ధిని, విద్యా ర్ధులకు తాత జ్ఞాపకాలు అందిచుట వంటి వినున్నత కార్యక్రమాలను దిగ్విజ యంగా నియమించాలమిన దినికి ప్రజల నుండి స్పందన కల్గిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాత గారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శివసేవ అధ్యక్షుడు టి. ప్రతాప్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, డి. సాయిరామ్ రె డ్డి, బి. ఉపేంద్ర రెడ్డి, తాతా భక్తులు, పాల్గొన్నారు.

సాంఘిక దురాచారానికి పాల్పడితే కఠిన చర్యలు

- **యస్‌సి,ఎస్టీ కార్యాలయంలో పిర్యాదు చేయండి : డియస్‌పి కె.వినోద్ కుమార్, మురళీధర్**

కర్నూలు,జనవరి 04 మనం న్యూస్ : సాంఘిక దురాచారానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ కె వినోద్ కుమార్,డిఎస్పీ మురళీధర్ అన్నారు.కర్నూలు జిల్లాలో షెడ్యూల్ కులం,షెడ్యూల్ తెగలకు చెందిన ప్రజల పట్ల ఎవరైనా వివక్ష చూపితే కర్నూలు సి క్యాంపు లోని డిఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేయాలని తెలిపారు.అలాగే గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి,ఆలయ ప్రవేశ నిరాకరణ భూ వివాదాలు ఉన్నా పిర్యాదు చేయవచ్చు అన్నారు.సాంఘిక దురాచారాలకు పాల్పడితే 9121101049 ,9121101048 నెంబర్ లకు సమాచారం అందించాలన్నారు.

హిందీ భూషన్ విద్యాన్ పరీక్షలకు ఈ నెల 14 వతేది వరకు దరఖాస్తు చేసుకోండి

కర్నూలు, జనవరి 04, మనం న్యూస్: హందీ ప్రచార సభ హైదరాబాద్ వారి అధ్వర్యంలో నిర్వహించే హందీ విశారద్, భూషన్ విద్యాన్ పరీక్షలకు ఈ నెల 14 వతేదివరకు ధరఖాస్తు చేసుకోగలరని హందీ ప్రచారసభ రాయలసీమ కన్వీనర్ ఎస్. రజాక్‌వలి తెలిపారు. 8వతరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న వారు విశారద్, 10 వతరగతి పాసైనవారు భూషన్ సంపూర్ణ (లేదా) విశారద్ పాసైనవారు, ఇంటర్మీడియట్‌లో డిగ్రీలో ద్వితియ భాషగా హందీ వున్నవారు. భూషన్ సంపూర్ణ పాసైనవారు, నేరుగా విద్యాన్ పరీక్షకు ధరఖాస్తు చేసుకోగలరు అని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు స్ధానికర నగరంలోని హందీ సేవాసధన్ మహా విద్యాలయం గాయత్రి ఎస్టేట్ ఎదురుగా క్ష్మినగర్ నందు పొందగలరు అని వారు తెలిపారు. సెల్ నెంబర్, 9951984402, 9441151286 లకు సంప్రదించాలన్నారు.

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ట)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

ప్రజల ఆశీస్సులే ప్రభుత్వానికి శ్రీరామరక్ష

సంక్షేమ పథకాలన్నీ పేద ప్రజలకు అందిస్తోంది: మంత్రి అఖిలప్రియ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అఖిల ప్రియ



ఆళ్ళగడ్డ, జనవరి 04, మనం న్యూస్ : ప్రజలే దేవుళ్ళు వారి సమస్యలన్నీ తీర్చడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని వారిని ఒక స్థానంలో నిలబెట్టాలనే సంకల్పంతోనే టిడిపి ప్రభుత్వం ఉందనిమంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు గురువారం నాడు పట్టణలోలో అమ్మవారిశాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రజలు లేనిదే ప్రభుత్వాలు లేవని వారు కోరుకున్నారు కనుకనే తామంతా అధికారంలో ఉన్నామని ప్రజలు ఆశీస్సులతోనే టిడిపి ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచిందని అలాంటి ప్రజలకు శాశ్వతంగా కొన్ని పథకాలను ప్రవేశపెట్టాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ప్రవేశపెట్టడని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో అధికారులతో నేరుగా మాట్లాడే అవకాశంమే కాక సమస్యలను తెలియజేసే అవకాశము ఈ జన్మభూమి -మా ఊరు ద్వారా ఉంటుందని ఎంతో ప్రతిష్టాత్మకంగా 5 వ విడత జన్మభూమి అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలతో మమేకమయ్యేందుకు జన్మభూమి దోహదపడుతుందని సమస్యలన్నీ తీర్చడానికి ఈ జన్మ భూమ అని. సంక్షేమ పథకాలు అందేవారికి. అందిని వారికి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి అఖిలప్రియ తెలిపారు ఆళ్లగడ్డ పట్టణంలో ముఖ్యంగా పెన్షన్లు రేషన్ కార్డు గృహాలు ప్రజలకు ముఖ్యమైనదిగా భావిస్తున్నానని నూతనంగా నూతనంగా 2400 మంజూరైనట్లు తెలిపారు అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు 25, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

పెన్షన్లు రేషన్ కార్డు లు గృహాలు లేనివారంటూ ఉండకూడదని అలాం టివారు ఒక్కరు కూడ ఉండకూడదని మంత్రి అన్నా రు. వచ్చే6వ విడత జన్మభూమి లోపల సమస్యలు లేవు అని ప్రజలే చెప్పాలని ప్రజల సమస్యలను తీర్చడంలో తమ టిడిపి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉన్న ప్రభుత్వమని అది మా విధి విధానం ఎంతోమంది ప్రజలు ఆదరిస్తున్నారు కనుకనే ప్రభుత్వం ప్రజల పక్షాన ఉన్నది ఆమె తెలిపారు.

అంతకుముందు అమ్మవారి శాలచేరుకున్న మంత్రి అఖిలప్రియకు స్వాగతం పలికారుఅధికారులు అమ్మవారు శాలలో మంత్రి అఖిలప్రియ ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం మంత్రి అఖిలప్రియ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్ టియంసి వేణుగోపాల. పబరేష్ ప్రసాద్ గురువయ్య. పోలేపల్లి సత్యనారాయణ దోంతు శేఖర్. వంకదార రాము తదితరులు పాల్గొన్నారు అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అందరి చేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడి స్టాల్సు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బివి రాంరెడ్డి, చైర్పర్సన్ ఎద్దుల ఉషారాణి తాసిహాల్దార్ సత్య శ్రీనివాసులు ఏడిఏ హరి నాయక్. వివిధ శాఖల అధికారులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని 6వ వార్డు జన్మభూమిలో వినతుల వెల్లువ



నందికొట్కూరు(రూరల్), జనవరి 04, మనం న్యూస్ : పట్టణంలోని సంతగేటు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరవ వార్డు జన్మభూమి, మాఊరు కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కె ఎల్ ఎన్. రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముందుగా అందరితో ప్రతిజ్ఞ చేయించి. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పతకాలు గురించి వివరించారు మరియు ప్రతి ఒక్కరూ తప్పకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, మరుగుదొడ్లు నిర్మించుకోలేని వారిని గుర్తించి వారికి కరెంటు, నీళ్లు. లాంటి అత్యవసరమైనవి ప్రభుత్వం రద్దు చేయాలని సూచించిందని కాబట్టి ప్రతి ఒక్కరూ త్వరలోనే మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. మున్సిపల్ చెర్మన్ ఓ. సుబ్బమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మన అవసరాలు తీర్చడానికి సిద్ధంగా ఉందని మీరు వినతిపత్రం ఇస్తే పరిష్కరిస్తామని అన్నారు.

ఐసిడిఎస్ అధికారులు మాధవిలత మహిళలకు కావలసిన మెలకువలు తెలిపారు. ఈ సారి అన్ని సమస్యలపై దాదాపుగా రెండు వందల వినతిపత్రాలు వచ్చినట్లు సమాచారం ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ మునాఫ్, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి- మాఊరు స్వచ్ఛత ర్యాలీ



కొనిదేలలో స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

నందికొట్కూరు (రూరల్), జనవరి 04, మనం న్యూస్ : జన్మభూమి,మాఊరు ఐదవ విడత కార్యక్రమాల్లో భాగంగా కొణిదెల గ్రామంలో పాఠశాల విద్యార్థులు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా ఉండాలని గ్రామ వీధులలో తిరిగి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ సత్యం మరియు డెప్యూటీ తహశీల్దార్ శ్రీ జయన్న జెండా ఊపి ప్రారంభించారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థిని, విద్యార్థులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఎలిమెంటరీ స్పెషల్ పాఠశాల, ఎలిమెంటరీ మెయిన్ స్కూల్, ప్రతిభ స్కూల్ లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ పరమేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజన్న, గ్రామ పెద్దలు శివన్న,ఉపాధ్యాయులు ప్రసాద్, ఖాజా హుస్సేన్, మహబూబ్ బాషా, మరియు అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్లు విడుదల



నందికొట్కూరు రూరల్, జనవరి 4,మనం న్యూస్ : ఆలూరులో జనవరి 10,11,12, మూడురోజులపాటు జరిగే సీపీఎం జిల్లా మహాసభలు జరుగుతాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగేశ్వరరావు తెలిపారు. సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్లను జిల్లా, మండల నాయకులు కె. భాస్కరరెడ్డి, ప్.లాజరస్,కె. రాజు, వి. నాగార్జున విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న జన్మభూమి, మాఊరు కార్యక్రమం ప్రజా ధనాన్ని వృధా చేసి టీడీపీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వారికి కట్టబెట్టడం తప్ప మరొకటిలేదని విమర్శించారు. గత నాలుగు విడతల్లో జరిగిన జన్మభూమి లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, పక్కా గృహాలు. తదితర అంశాలపై పేరుకుపోయిన లక్షలాది అర్జీలకు నేటికి మోక్షం లేదని వారు విమర్శించారు.పదవ తేదీన ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో మధ్యాన్నం మూడు గంటలకు జిల్లా మహాసభలు ప్రారంభం అవుతాయని ఇందులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం ఏ. గఫూర్ హాజరు అవుతారని కనుక పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పరిసరాలశుభ్రత పై ప్రత్యేక సమావేశం



మంత్రాలయం గ్రామపంచాయతి కార్యాలయంలో స్వచ్ఛత సమావేశం



చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న పంచాయతి సిబ్బంది, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, హెల్త్ వర్కర్లు ఉపాధ్యాయులు

మంత్రాలయం, జనవరి 04, మనంన్యూస్ః మంత్రాలయం గ్రామపంచాయతి కార్యాలయంలో స్వచ్ఛత సమావేశం బహిరంగమలవిసర్జన, పరిసరాలశుభ్రతలపై ప్రత్యేక అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో పంచాయతి సిబ్బంది, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, హెల్త్ వర్కర్లు ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం జరిగింది. కార్యక్రమానికి పంచాయతి సర్పంచు భీమయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శివశంకర్ మాట్లాడుతూ ఆధునికతను సంతరించుకొన్న సాంకేతిక సమాజంలో ప్రజలు అనాగరిక కార్యకలాపాలకు స్వస్తిపలికి నవ్యతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో పారిశుధ్యలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. హైటెక్‌యుగంలో జీవిస్తూ రాతియుగంనాటి అలవాట్లను కొనసాగించడం బాధాకరమన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డిని ఉచితంగా నిర్మించి ఇస్తున్నా ప్రజలు అనాగరికుల్లా ఆరుబయట బహిరంగ మలవిసర్జన చేయడం మంచిది కాదన్నారు. ప్రజల్లో మార్పురావాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరారు.బహిరంగ మలవిసర్జనకు బ్రాండ్ అంబాసిడర్‌డా మారిన చెంబు విధానానికి తిలోదకాలు ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని పంచాయతి సిబ్బంది, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, హెల్త్ వర్కర్లు ఉపాధ్యాయులతో ప్రత్యేక అధికారి శివశంకర్ పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతి కార్యాలయం నుంచి తుంగభద్ర నదీతీరంలోని స్మశానం వరకు చెంబు శవయాత్ర నిర్వహించి అక్కడ గొయ్యి తవ్వి చెంబును పూడ్చిపెట్టి మలవిసర్జనకు పాతరేశారు.

విలువైన ప్రాణాలు కాపాడుకోండిః డీఎస్పీ



జాతీయ రహదారి లోవాహనదారులకు అవగాహన సదస్సులో సూచనలిస్తున్న డీఎస్పీ చక్రవర్తి

ఆళ్లగడ్డ జనవరి 4 మనం న్యూస్ ః విలువైన ప్రాణలు ప్రమాదాల ద్వారా కొని తెచ్చుకుంటున్నారని జాగ్రత్త వహించి ప్రయాణాలు చేస్తే కొంతవరకూ ప్రమాదాల నుండి బయటపడవచ్చని అందులో నిర్ణయం తీసుకునేబాధ్యత నీపైన ఉన్నదని వాహనాలపై ఇంటి నుండి బయలు దేరినప్పుడు మన కుటుంబాన్ని ఆలోచించి బయలుదేరాలని మన వెనకాల మన కుటుంబం ఆధారపడి ఉన్నారని గుర్తించుకోవాలని డీఎస్పీ చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం నాడు 40వజాతీయ రహదారి వాహనదారులకు అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను నుద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించాలి హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు నిలబడతాయని కనుక నేటినుండి ఒక బాధ్యతగా హెల్మెట్ను వెంటతీసుకొని వాడాలని లేనిపక్షంలోరాబోయే దినాలలో ప్రభుత్వమే గట్టి చర్యలు తీసుకుంటుందని కనుక ప్రతి వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందే ఆయన వాహనదారులకు తెలిపారు. ఇటీవల అధిక స్పీడు లైసెన్సు లేకపోవడం యువత సరైన మార్గం లేక ప్రమాదాలు జరగడం వల్ల నిత్యం ఏదో ఒకచోట ప్రాణాలు కోల్పోతున్నారని కనుక బాధ్యత గల తల్లిదండ్రులు కూడా కుటుంబ యజమాని కూడా తీసుకొని బైకు బయలుదేరేముందు పిల్లలకు కనీస ప్రమాదాల గురించి తెలియని వారికి తెలియజేయాలని ఈ సందర్భముగా ఆయన సూచించారు జాతీయ రహదారిలోప్రతిరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అవగాహన లేకపోవడంతో ఇష్టానుసారంగా బైక్ నడపడం తోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న నిబంధనలు పాటించకపోవడం దురదృష్టకరమని ప్రభుత్వం ప్రతిరోజూ అవగాహన మీడియాలో సోషల్ మీడియాలో తెలియజేస్తున్నారని కనీసం ఈ అవగాహన ద్వారా అయినా ప్రమాదాలను జరగకుండా కనీస నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు చంద్రశేఖర్ రెడ్డి రామయ్య, మోహన్ రెడ్డి ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధే టీడీపీ లక్ష్యం ః డిప్యూటీ సీఎం కేఈ



పత్తికొండ, జనవరి 04, మనం న్యూస్ ః 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో గురువారం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.యి.కృష్ణ మూర్తి పాల్గొన్నారు దేవనబండ- నలకదొడ్డి గ్రామ రహదారి లో నల్ల వాగుపై 6కొట్ల 85లక్షల వ్యయం తో నిర్మిస్తున్న వంతెన నిర్మాణని కి శంకుస్థాపన చెసిన అనంతరం నలకదొడ్డి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఉరు కార్యక్రమని కి హజరు అయ్యారు గ్రామ సర్పంచ్ లోక్ నాథ్ మాట్లాడుతూ పంచాయతీ లో ని నల్లవాగు కు వచ్చిన నీటిని చెరువు మళ్లీ ంచడం గ్రామంలో స్కూల్ నిర్మాణం ,ఉరువాకలి ప్రారంభోత్సవం త్రాగునీరు లాంటి కార్యక్రమలు కె.యి.కృష్ణ మూర్తి గారి సహాయం తో పూర్తి చెయడం జరిగింది అన్నారు జెడ్పీటీసీ కె.యి.సుకన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాతశిశు మరణలను నివారించేందుకు 102 అంబులెన్స్ అనే పథకాన్ని ఏర్పాటు చేయడం మాహిళ ల కొసం పసుపు కుంకుమ అనే పథకం ఏర్పాటు చెయడం జరిగిందని ఈ పథకం ద్వారా ప్రతి మాహిళ కు పదివేల రూపాయలు అందడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.యి.కృష్ణ మూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రజల కొసం పాటు పడుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు సాంకేతిక విప్లవం గా ఫైబర్ గ్రిడ్ ను రాష్ట్రపతి కొవింద్ తొ ప్రయెగత్మకంగా ప్రారంభించడారని త్వరలోనే రాష్ట్రమంతా ఫైబర్ గ్రిడ్ ప్రారంభం అవుతాయి అన్నారు నల్లవాగు పై వంతెన ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు అనంతరం అర్హులకు అందరికీ కొత్తరేషన్ కార్డు, జాబ్ కార్డు లు ,చంద్రన్న కానుక,ట్రాక్టర్ పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియెజకవర్గ ఇన్ ఛార్జ్ కె.యి.శ్యామ్ బాబు, జిల్లా ఉపాదక్షులు సాంబశివరెడ్డి, జెడ్పీటీసీ సుకన్య ఎం.పి.పి.రాజేశ్వరి, సర్పంచ్ లోక్ నాథ్ ,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి



బనగానపల్లె, జనవరి 04 మనం న్యూస్ ః నూతన సంవత్సర 2018 మనం దినపత్రిక క్యాలెండర్ ను బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతి కాలంలోనే మనం దినపత్రిక ఖ్యాతి గడించిందని ఆయన అన్నారు. మనం దినపత్రిక ఉదయాన్నే పాఠకులకు అందుతుందని ఈ పత్రికకు ఎంతోమంది అభిమానులు కూడా తయారయ్యారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కథనాలు పత్రిక ద్వారా వెలువడుతున్నాయని, ముందు ముందు కూడా ఎలా చరిత్ర సృష్టించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేసేలా కథనాలు వ్రాయాలన్నారు. నిష్పక్షపాతంగా వార్తలు రాస్తే ప్రజలు హర్షిస్తారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రేపు డిప్యూటి సియం. కేఈ ప్యాలకుర్తికి రాక

గూడూరు, జనవరి 04, మనం న్యూస్ః జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6న కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో డిప్యూటి సియం కేఈ కృష్ణమూర్తి పర్యటించునున్నట్లు ఎమ్మెల్యే యం. మణి గాంధి తెలిపారు. బుధవారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూ మి-మాఊరు కార్యక్రమానికి డిప్యూటి సియం హాజరై అక్కడి ప్రజా సమస్యలు, గ్రామాల్లో జరిగిన అబివృద్ధి పనులపై ప్రజలను అడిగి తెలుసు కుంటారని వారు చెప్పారు. డిప్యూటి సియంతో పాటు కర్నూలు పార్లమెంటు సభ్యురాలు బుట్టారేణుక, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌లు హాజరౌతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

వాహనాల తనిఖీ ఆరు ట్రాలీ ఆటోలు సీజ్

గూడూరు, జనవరి 04, మనం న్యూస్ః మండలంలోని కే నాగలాపురం గ్రామం పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఆరు ట్రాలీ ఆటోలను సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎన్‌సి. మల్లికార్జున తెలిపారు. ప్రమాధాల నియంత్రణలో బాగంగా గురువారం కర్నూలు-బళ్ళారి హైవేపై ఎస్ఐ మల్లికార్జున సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న వాహన చోదకులు నిబందలనలు ఉల్లంఘిస్తున్నారని తద్వారా రోడ్డు ప్రమాధాలకు గురై మృత్యువాత పడుతున్నారని వారన్నారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మెరకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రై నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నట్లు వారు స్పష్టం చేసారు. ట్రాలీ ఆటోల్లో ప్రయాణాలు చేపడితే ప్రజలకు భద్రత సమస్య ఏర్పడుతువదని వారు చెప్పారు.

మట్కా జూదరుల అరెస్ట్

బేతంచెర్ల, జనవరి 4,మనం న్యూస్ ః మట్కా జూదరులును అరెస్ట్ చేసి 4850 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు యస్ ఐ జి యం డి బాష తెలిపారు. మండలంలోని ఆర్. యస్.రంగాపురం గ్రామంలో మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న యస్. ఐ.జి యం డి బాష తన సిబ్బందితో వెళ్లి మట్కారాస్తున్న ముగ్గురు వ్యక్తులు రాంకుమార్ (రంగాపురం),మా బాష(రంగాపురం),నాగేశ్వరరావు(ఆర్. బుక్కపురం), అరెస్టు చేసి 4850 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

లూయీ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

కర్నూలు, జనవరి 04, మనం న్యూస్ః లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నైస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసులు అధ్వర్యంలో గరువారం నిర్వంహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు విద్యను అబ్యసించి, ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను పొందేలా బ్రెయిలీ లిపిని కనుగోన్న అంధుల జీవితాలల్లో వెలుగునింపిన మహనీముడు లూయి బ్రెయిలీ అని ఆయన అన్నారు. ఈ లీపి వల్ల చాలా మంది అంధుల జీవితాలలో వెలుగు నింపాడు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధి, విద్యార్ధినిలు, నెస్ స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యురాలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

పదవిరమణ ఉపాధ్యాయురాలికి సన్మాం

గూడూరు, జనవరి04, మనం న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న పి. సుజాతమ్మ కు ఘనంగా సన్మాం జరిగింది. గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ అధ్యక్షత నిర్వహించిన సన్మాన సభకు స్తానిక టీడీపీ నేతలు మాజీ జెడ్పిటీసీ సభ్యులు ఎల్ వెంకటేశ్వర్లు ,మాజీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్ రాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం పదవిరమణ పొందిన ఉపాధ్యాయురాలును సాటి ఉపాధ్యాయులు శాలువా కప్పి పూలమాలలో సత్కరించారు.

ప్రజా సంక్షేమమే టీడీపీధ్యేయం



మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

కౌతాళం జనవరి4 (మనం న్యూస్): ప్రజా సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రౌడూరు, ఉప్పరహాళ్ గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రా మ సభకంటే ముందు అధికారులు, నాయకులు విద్యార్థులు ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకో వాలని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించుకుందామని నినాదాలు చేసుకుం టూ గ్రామంలోని పురవీధులగుండా ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం గ్రామ సభలో గ్రామస్థులను ఉద్దేశిం చి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంత రం లోటు బడ్జెట్‌లోను ముఖ్యమంత్రి చంద్రబా బునా యుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవే రుస్తున్నాడన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నామన్నారు. సాధికార మిత్ర ఏర్పాటు ద్వారా ప్రతి కుటుంబం కనీసం రూ.10వేల ఆదాయాన్ని పొందేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందన్నారు. టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి సహకారంతో రౌడూరు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.60 లక్షలను వ్యయం చేసి గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేప ట్టామన్నారు. మరో 40లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టా మన్నారు. మరో 40లక్షల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం అబ్దిదారులకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామన్నారు. 2019 ఎన్నికల్లో మరో సారి ప్రజలు చంద్రబాబును ఆద రించాలన్నారు. గ్రామంలోని ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు శ్రీనివాసరెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద ఈరన్న మాజి ట్రస్టుబోర్డు చైర్మెన్ చెన్నబసప్ప, ఎంపిడివో బంగారమ్మ, తహశీల్దార్ శ్రీనివాసరావు, మాజి ఎంపిపి చందాఖాన్, బదినేహాళ్ సాగునీటి సంఘం అద్యక్షుడు టిప్పుసుల్తాన్, తెలుగుయువత జిల్లా కార్యదర్శి సురేష్‌నా యుడు, సింగి ల్‌విండో ఉపాద్యక్షుడు వెంకటపతిరాజు, మండల ఏఈ లు మద్దిలేటి, సోమన్న, కేశవరెడ్డి, రంగ స్వామి, సంజీవ్ కుమార్, ఈవోఆర్‌డి సూర్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వీరేష్, పార్వతి, ఎంపిటిసిలు వివిధ శాఖల అధికారులు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాలు అందాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జమ్మ

ఆస్పరి, జనవరి 04, మనం న్యూస్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 వ విడుత జన్మభూమి, మా ఊరు కార్యక్రమం మండలంలోని, చిరుమాన్ దొడ్డి, అలిగేర, గ్రామంలో సర్పంచులు సోమేశ్వరి, యువరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా జడ్పీటీసీ బొజ్జమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందజేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే ప్రజల వద్దకు పాలన, ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించడం జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమని, ప్రతి అధికారి, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలన్నదే సీఎం చంద్రబా బు నాయుడు ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, పింఛన్‌లు, అర్హులైన ప్రతిపేదవాడికి అందజేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధి తెలుగుదేశ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు.

ఉపాధిహామి సరిగ్గా నిర్వహించడం లేదని స్పెషల్ ఆఫీసర్ చెంగల్ రాయుడుకు ఫిర్యాదు చేశారు. తల్లితండ్రి లేని అనాధ అయి లక్ష్మి కి పింఛన్ రావడం లేదని చెంగల్ రాయుడు దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను పరిష్కరిస్తామని చెంగల్‌రాయుడు తెలిపారు. అనంతరం మూడో విడుత రుణమాఫీ పత్రాలను జడ్పీటీసీ బొజ్జమ్మ, ఏఈ నాగరాజు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తహశీల్దారు సుబ్రమణ్యం, డీటీ శ్రీనివాసులు, ఎంపీడీవో సలీమ్ బాష, ఈవోఆర్డీ వీర్రాజు, హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్, ఆర్ఐ లక్ష్మి, ఏవో మునెమ్మను, మండల శాఖ అధికారులు, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్ లు, ఎంపీటీసీ రామాంజనేయులు, రామక్రిష్ణ, జేమ్స్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వెదురీత

- వెదురు వస్తువులకు తగ్గిన ఆదరణ.. తగ్గిన వాడకం
- దొరకని వెదురుకర్ర .. కనుమరుగవుతున్న వృత్తి



కర్నూలు,జనవరి 04 ,మనం న్యూస్ : వెదురు వస్తువులకు రోజు రోజులు ఆదరణ తగ్గుతుంది.ఇంతకు ముందు ప్రతి ఇంట్లో వ్యవసాయానికి సంభందించిన పంటలు పోగు చేసేందుకు వెదురు బుట్టలు వాడేవారు.వీటిస్థానంలో అల్యూమినియం బేసిన్లు వినియోగిస్తున్నారు.ఇంటి అవసరాలలో భాగంగా చాటలు వాడేవారు.ఇప్పుడు చాటలు వాడేవారి సంఖ్య ఘననీయంగా తగ్గింది.కొన్ని కార్యక్రమాలకు మాత్రమే చాటలు ఉపయోగిస్తున్నారు. పూర్వం ప్రతి ఇంట్లో కూడ నాలుగైదు విసనకర్రలు ఉండేవి.ఒకరో ఇద్దరో తప్పితే వీటిని వాడటం లేదు.తడికలు,బుట్టలు,జిల్లాలు,గాజలు వీటి వినియోగం కూడ పూర్తిగా తగ్గింది.వెదురుకర్ర దొరకక పోవడం,వెదురు వస్తువులకు ఆదరణ తగ్గడం వాళ్ళ ఈ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య తగ్గుతుంది.వెదురు అల్లికలకు మహానంది,గాజులపల్లి,అబ్బిపురం,పుట్టుపల్లి, ఎంతో పేరుప్రఖ్యాతలు కలవు.వెదురు కర్రతో పలు వస్తువులు తయారుచేస్తుంటారు.దశాబ్దాల తరబడి పలు కుటుంబాలు వెదురు అల్లికలపై జీవనం సాగిస్తుంన్నారు.ఆధునిక సమాజంలో ఆదరణ తగ్గుతుండటంతో గతంలో మాదిరిగా వెదురుకర్ర దొరకకపోవడం వల్ల ఈ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది.జిల్లాలో వెదురు వస్తువులకు మహానంది మండలం బండిఆత్మకూరు మండలం బాగా ప్రసిద్ధి.ఇక్కడ వెదురు కర్రతో బుట్టలు,గంపలు,చాటలు, తడికలు,తట్టలు, విసనకర్రలు ,ఐస్ పుల్లలు, తయారు చేస్తుంటారు.తొలుత వెదురు బొంగులను పగలగొట్టి నాలుగు బద్దలుగా చేస్తారు. వీటిని వారం రోజులు నీటిలో నానబెడతారు.తర్వాత వాటిని అల్లికలకు కావాల్సిన సైజ్ ప్రకారం పల్చగా చీలుస్తారు.చాటలు బుట్టలు అల్లుతారు.లావుపాటి దబ్బలను చీలిక చేసి తడికలు అల్లుతారు.చేట ధర రూ.50 నుంచి 60 రూపాయలు పెద్దసైజు గంప ధర రూ 100 నుంచి 120 రూపాయల వరకు చుట్టూ పక్కల గ్రామాలవారికి,హైదరాబాద్ ,బెంగుళూరు ,తిరుపతి నగరాలకు సైతం ఎగుమతి చేసి అమ్ముతుంటారు.ఐదు దశాబ్దాల పాటు ఒక వెలుగు వెలిగిన వెదురు వస్తువుల తయారీ పలు కారణాల వల్ల అంతరించి పోయే పరిస్థితి దాపురించింది.

ఐస్ పుల్ల కనుమరుగు

ఐస్ క్రీమ్ రాకముందు కొన్నేళ్ల క్రితం పుల్ల ఐస్ ఎక్కువగా ఉండేది.ఈ ఐస్ పుల్లలను నల్లమల సమీప గ్రామాల్లో తయారు చేసేవారు.అప్పట్లో లక్షల్లో ఐస్ పుల్లలు తయారు చేసే వారు.ఇక్కడి నుండి ఇతర జిల్లాలకు రాష్టాలకు ఎగుమతి చేసేవారు.పుల్ల ఐస్ కనుమరుగు కావడంతో ప్రస్తుతం ఐస్ పుల్లలు చేయడం లేదు.



కర్రదొరకటం లేదు



వెదురు కర్ర గతంలో మాదిరి సులువుగా దొరకడం లేదు.అప్పట్లో సమీపంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతం నుండి వెదురు కర్ర తెచ్చుకొనేవారు.గతంలో మాదిరి కొండలో వెదురు కర్ర దొరకటం లేదు.15 నుండి 20 కిలోమీటర్లు గట్టుపైకి వెళ్లాల్సి వస్తుంది.పైగా అటవీ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ కావడంతో నిఘా పెంచారు.దీంతో అటవీ కూలీలు కొండకు వెళ్లేందుకు భయపడుతున్నారు.ఇతర ప్రాంతాలనుండి కొనుగోలు చేసే వెదురు ఖర్చు ఎక్కువ అవుతున్నది.

- తిరుపాలు


పాలకులు ఆదుకోవాలి

అల్లికలనే నమ్ముకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.వారిజీవన పరిస్థితులు మెరుగు పర్చేందుకు తగిన సాయం అందించాలి.వెదురు వస్తువులు వాడుకలోకి తెచ్చి,వాటికి డిమాండ్ పెంచేందుకు తగిన చర్యలు తీసులోవాలని ఈశ్వరమ్మ, దుర్గమ్మలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-దుర్గమ్మ



గిట్టుబాటు కావడం లేదు



వెదురు కర్రదొరకక పోవడం వెదురు వస్తువులకు ఆదరణ తగ్గడం వల్ల ఈ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారిసంఖ్య తగ్గిపోతుంది.ఒకప్పుడు వందలాదిమంది వెదురు వస్తువులు తయారు చేసేవారు.రోజంతా కష్టపడినప్పటికీ కూలీ డబ్బులు కూడా గిట్టుబాటు కావడం లేదని బుట్టలు అల్లేవారు వాపోతున్నారు.ఆదాయం లేకపోవడం కుటుంబాలు గడవడం కష్టమౌతుండటంతో ఎక్కువ మంది ఇతర పనులకు వెళుతున్నారు.నేడు పదుల సంఖ్యలో మాత్రమే ఈ అల్లికలు అల్లుతున్నారు.కొద్దిమంది మాత్రమే అల్లికలు తప్ప ఇతర పనులు చేయలేక ఈ వృత్తినే కొనసాగిస్తున్నారు.

- లక్ష్మి

పొలాల్లో బంగారు పంటలు పండాలి : ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు, జనవరి 04 (మనం న్యూస్) : రైతులు పొలాల్లో బంగారు పంటలు పండించాలని, రైతుల శ్రేయస్సే పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 5 వ వార్డులో గురువారం జరిగిన జన్మభూమి 5 విడత కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రసంగించారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగు నీరు అందించడమే తన లక్ష్యమని అన్నారు. ఆయకట్టు పొలాలు పచ్చగా ఉండి, మరో కోనసీమ ప్రాంతంలా తలపించేలా ఆత్మకూరు ఉండాలన్నది తన ఆకాంక్ష అని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆత్మకూరు ప్రాంత రైతుల సాగునీటి సమస్యలకు పరిష్కారం చూపించిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని పేర్కొన్నారు. ఈ నెల 7 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశామలంగా చేయడమే ప్రభుత్వం రైతులపై ఎంత శ్రద్ధ ఉందో తెలపడానికి నిదర్శమన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకే వైఎస్ఆర్‌సిపి నుంచి టిడిపిలోకి చేరానని వివరించారు. ఏడాదిలో నియోజక వర్గ అభివృద్ధికి 60 కోట్ల రూపాయలు విడుదల చేయించి అభివృద్ధికి పాటుపడామని తెలిపారు. రూ. 120 కోట్లతో పూర్తి చేసిన సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నియోజక వర్గంలోనే అతి పెద్ద ప్రాజెక్టుగా అభివర్ణించారు. తన కుటుంబ నేపథ్యమే ప్రజల సంక్షేమం కోసం అంకితమైందని తన తండ్రి మాజీ మంత్రిగా పని చేశారని, సోదరులు ఎమ్మెల్యేగా పని చేశారని వాళ్ళు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ఎంతో కష్టపడ్డారని ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికయిన తన హాయాంలో సాధించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణగౌడు, శ్రీనివాస రెడ్డి, కొండల రావు, తిరుపతయ్య, శివారామిరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సియం సభను విజయవంతం చేయాలి :

సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతోందని సభలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల వెంకటాపురం, తాండా, సిద్ధపల్లె, ముష్టపల్లె, కృష్ణాపురం, అమలాపురం, గ్రామాల పొలాలకు సాగునీరు అంది సస్యశామలమవుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం ఎంతో మంది నాయకులు ఎంతో కష్టపడ్డారని రూ. 120 కోట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టును తన హాయాంలో ప్రారంభోత్సవం జరగడం మరచిపోలేని సంఘటనగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఎంతో పాటుపడుతుందని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న బుడ్డా

వైభవంగా నీలకంఠేశ్వరుని మహా రథోత్సవం

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 04, (మనంన్యూస్): హరహర మహాదేవ.... అంటూ భక్తుల జయధ్వానాలు...వేదపండితుల మంత్రోచ్చరణాలు... మంగళ వాయిద్యాల మధ్య గురువారం శ్రీ నీకంఠేశ్వర స్వామి మహారథోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలో అత్యంత వైభవంగా సాగింది. నీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం 6గంటల నుంచి రథోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవంలో రెండు లక్షల వరకు భక్తజనం పాల్గొని తరించారు. ముందుగా స్వామి వారి ఆలయంలొ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తేరుబజారు వరకు ఉత్సవమూర్తిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఉత్సవ మూర్తులను పీఠంపై అధిష్టించి హోమం జరిపారు. మహారథం ముం దుకు సాగింది. రథాన్ని లాగి స్వామి వారి కృపను పొందాలని భక్తులు పోటిప డ్డారు. మార్కండేయస్వామి ఆలయం వరకు రథాన్ని తీసుకెళ్లి మార్కెం డేయస్వామికి పూజలు నిర్వహించి అనంతరం రథాన్ని యధాస్థానానికి లాగి ఉత్సవానికి ముగింపు పలికారు. రథోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాక ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. నందికోళ్లసేవ, గొరవయ్య నృత్యాలు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రథోత్స వాన్ని తిలకించేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు.రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు...డిప్యూటి.సి ,యం. కే,ఇ, క్రిష్ణమూర్తి , మాజి. కేంద్రమంత్రి, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ,యం,పి, బుట్టరేనుక. యం.ఎల్.సి, ప్రభాకర్ యం.ఎల్.ఎ.బివి. జేయనాగ్వేర్ రేడ్డి. మంత్రాలయం ,యం.ఎల్. ఎ. బాలనాగి రేడ్డి.మాజి.యం.ఎల్.ఎ చేన్నకేశవరేడ్డి. ఎ ర్రకోట జగన్మోహన్ రేడ్డి, మురారి రేడ్డి. లక్ష్మినారాయాణ రెడ్డి, పి. తిక్కారేడ్డి.తదితరులు పాల్గోన్నారు.

రథోత్సవాన్ని తిలకించేందుకు భారీ బందోబస్తు

రథోత్సవంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగుకుండ భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ ప్రసాద్‌రావు తెలిపారు. 10మందిసీఐలు, 23 మంది ఎస్ఐలు, 200మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పట్టణ, రూరల్, ఎస్ఐ హరిప్రసాద్, వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.







విద్యతోనే అభివృద్ధి సాధ్యం - కలెక్టర్

మాతృ, శిశు మరణాలు తగ్గించాలి

చదువు, ఆరోగ్యం, ఉపాధి అంశాలపై దృష్టి పెట్టాలి

రాష్ట్ర ప్రజల అభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం

ప్రజల కోసం టీడీపీ చిత్తశుద్ధితో పని చేస్తుంది



. సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



అంగన్వాడీ కార్యకర్తలతో ముచ్చటి స్తున్న కలెక్టర్

కోసిగి, జనవరి 04(మనం న్యూస్) : ప్రస్తుత సమాజంలో ఎలాంటి అభివృద్ధి సాదించాలన్నా కేవలం విధ్యతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ సత్య నారాయణ పేర్కొన్నారు. గురువారం కోసిగి మండల పరిధిలోని వందగల్, అగసనూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మండలం నోడల్ అధికారి రవీంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంఛార్జి తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి నిర్వ హించారు. ముందుగా ఆయా గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారుల సమక్షంలో స్థానిక విద్యార్థులతో గ్రామ పురవీధుల గుండా ర్యాలీ చేయిస్తూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ జేశారు. వందగల్ గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ సత్య నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజక వర్గం నోడల్ అధికారి సెట్కూర్ సీఈవో సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఆయా గ్రామాల సర్పంచులు ఈరమ్మ, ఆనందమ్మల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సందేశం చదివి ప్రారం బించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను, పింఛన్లను, స్కాలర్ షిప్ లను లబ్ధిదారులకు అతిధులు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్య నారాయణ మాట్లా డారు. రాష్ట్రంలోనే అక్ష రాశ్యత లో వెనుకబడిన కోసిగి మండలంలో అక్షరాశ్యత శాతాన్ని పెంచ డానికి ప్రతి ఒక్కరూ నడుం బిగిం చాలన్నారు. జిల్లాలో చిన్న వయస్సులో వివాహాలు చేయడంతో మాతృ, శిశు మరణాల సంఖ్య ఎక్కు వ య్యిందని కలెక్టర్ చెప్పారు. వాటిని తగ్గించడానికి జిల్లాలో ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు కుటుంబ నియంత్రణ ను పాటిస్తూ ఇంటికి ఇద్దరే సంతానం ఉండేటట్లు చెయ్యాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజలు చదువు, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాలపై దృష్టి సరించినప్పుడే సమాజం అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్య పడుతుం దని కలెక్టర్ తెలియజేశారు. అర్హులైన వారికి రేషన్, పింఛన్లు వంటి సంక్షేమ ఫలాలను అందజేస్తామని ఆయన చెప్పారు. అలాగే జిల్లా టీడీపీ అధ్యక్షులు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అన్నిశాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఎదురౌ తున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడానికే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. కష్టపడి పని చేద్దాం...అన్ని విధాలుగా అభివృద్ధిని సాధిద్దామనే ఆశయంతో ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాడని చెప్పారు. ప్రజల కోసమే టీడీపీ చిత్తశుద్ధితో పని చేస్తుందని ఆయన వెల్లడించారు. కర్నూల్ జిల్లా రూ. 58 వేల కొత్త రేషన్ కార్డులు, రూ.14 కోట్లు స్కాలర్ షిప్ లను మంజూరు చేయడమే గాక రూ.28 కోట్ల రుణాల ను కూడా మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. అనంతరం మంత్రాలయం టీడీపీ ఇంఛార్జి తిక్కారెడ్డి మాట్లాడుతూ రాజకీయాల కు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మార్చి నెల చివరి నాటికి పింఛన్లు అందించ డానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృత నిశ్చయం తో ఉన్నాడని చెప్పారు. ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా సమస్యల కోసమే నియోజక వర్గంలో రూ. 250 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించా మని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో కోసిగి, పెద్దకడుబూరు మండలాల టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, వక్రాని వెంకటేశ్వర్లు, రామాకాంత రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, వందగల్ నరసింహులు, ఎంపీటీసీ కాల్వ లక్ష్మయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంలో సమస్యల వెల్లువ



చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్న తహసిల్దార్ శివ రాముడు

రుద్రవరం, జనవరి 04, మనం న్యూస్: మండల పరిధిలోని చిన్న కంబలూరు,పెద్దకంబాలూరు గ్రామాలలో గురువారం జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలు తహసిల్దార్ టీం పెద్దకంబాలూరు గ్రామంలో, ఎంపీడీవో టీమ్ చిన్నకంబాలూరు గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామ సభలు జన్మభూమి ప్రతిజ్ఞతో అధికారులు ప్రారంభించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఈ జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో నీరజ అన్నారు. అనంతరం చిన్నకంబాలూరు గ్రామంలో ప్రజలు అధికారులకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. గ్రామంలో నివసించే 50 కుటుంబాల రేషన్ కార్డులు డిలీట్ అయ్యాయని బాధితులు డిప్యూటీ తహసీల్దార్ జార్జికి తమ సమస్యను చెప్పుకున్నారు. డిలీట్ అయినా 50 రేషన్ కార్డుల లబ్ధిదారుల నుంచి అర్జీలు స్వీకరించారు సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన అన్నారు. పెద్దకంబాలూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో రైతులకు విడతలవారీగా జరిగిన రుణమాఫీలో తమకు తీసుకున్న రుణంలో ఎలాంటిమాఫీ కాలేదని రైతు లు మండల వ్యవసాయాధికారి ప్రసాదరావును ప్రశ్నించా రు. అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద లకు ఇంటి స్థలాల కోసం కొనుగోలు చేసిన స్థలాన్ని ఇప్పటివ రకు ఇల్లు లేనివారికి ఎందుకు కేటాయించలేదని అధికారు లను ప్రశ్నించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శివ రాముడు మాట్లాడుతూ ఇలాంటి సమస్యలను పరిష్కరిం చడానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. అనంతరం గ్రామం లో ప్రజ లకు మండల తహసీల్దార్ శివ రాముడు చేతుల మీదుగా చంద్రన్న సంక్రాంతి కానుక ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సోమ శివా రెడ్డి, ఏమ్ఈఓ సాహెబ్ హుస్సేన్ , ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రామకృష్ణ నాయక్, వ్యవసాయ అధికారి ప్రసాదరావు, హౌసింగ్ ఏఈ రాజరఘువర్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల...

మండల పరిధి లోని చింతలాయపల్లి గ్రామంలో జన్మభూమి కార్యక్రమం ను అధికారులు మరియు గ్రామ ప్రజల సమక్షమంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం నందు చింతలాయపల్లి,అంకిరెడ్డి పల్లె గ్రామాల కు సంబంధించి గ్రామ ప్రజల నుండి అధికారులకు అర్జీలు రేషన్ కారడ్స్ 35,వృద్దులు పింఛన్ల కొరకు 150,ఇల్లు నిర్మించుకోడం కొరకు 150,ఇళ్ల స్థలాల కోరకు 70 మంది అర్జీ లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.అలాగే 3 వాటర్ ట్యాంకులు నూతనంగా నిర్మించడానికి సుమారుగా చింతలాయపల్లి కి 27 లక్షలు నిధులు మంజూరు అయినట్లుగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం పి డి ఒ శోభరాణి,డిప్యూటీ తహశీల్దార్ ఫకుర్ అహమ్మద్,ఏ బి ఓ గంగన్న,హౌసింగ్ ఏ ఈ వాసుదేవారెడ్డి,అగ్రికల్చర్ సురేష్ ,గ్రామ ప్రెసిడెంట్ వెంకట సుబ్బయ్య,తెలుగు యువత కార్యదర్శి నంద్యాల ప్రసాద్ ,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్స్ పంపిణీ



విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్న విజయమ్మ

కర్నూలు, జనవరి04, మనంన్యూస్ః విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్స్ పంపిణీ సెరుడ్స్ స్వఛ్చంద సంస్థ అధ్యక్షులు గోర్ల మల్లి కార్జున అధ్వర్యంలో గరువారం నిర్వహించారు. నగర శివారిలోని మిలిటరీ కాలనీ జెడ్పి పాఠశాల విద్యార్థులకు 20 ఎడ్యుకేషనల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని విజయమ్మ మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడలతో పాటు చదువులోకూడా రాణించాలన్నారు. పేద విద్యార్థులు నోట్ పుస్తకాలు కోనడానిక కూలీ పనులకు వెలుతున్నారు అని, అలాంటిపేద విద్యార్థుల కోరకు సెరుడ్స్ స్వఛ్చంద సంస్థ పనిచేస్తుందిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటి భాషా, అఖిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓడిఓఫ్ ర్యాలీలో పాల్గొన్న వైస్‌ఛాన్స్‌లర్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు, జనవరి04, మనం న్యూస్ః కర్నూలు నగరంలోని జోహరాపురంలో నిర్వహించిన స్పెషల్ క్యాంప్ శిబిరానిక ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ చాన్స్‌లర్ వై, నరసింహులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన బహిరంగ మలవిసర్జన రహితంగా గ్రామాలను తీర్చిదిద్దుదాం అనే కార్యక్రమానికి ప్రతి పౌరుడు సహకారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్01 ఆధ్వర్యంలో నిర్వహించా రన్నారు. ప్రభుత్వం నిర్వహించిన వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. అనంతరం నిర్వహించిన ఓడిఓఫ్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. గాంధీ, ఉపాధ్యాయులు సురేష్ చంద్ర, మాధవరావు, వరలక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రాం అధికారి విజయశేఖర్, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనల వెల్లువ

మహానంది, జనవరి4,మనంన్యూస్ ః క్రీడాకారులతో పాట శ్యాలకే కాదు గ్రామానికే పేరు వస్తుందని తిమ్మాపురంజిల్లా పరిషత్ పాట శ్యాల ప్రధానోపాధ్యాయుడు బంగారురెడ్డి అన్నారు. ఇటీవల అండర్17 డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను గురువారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో గ్రామానికే మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ప్రతి విద్యార్థికి చదువు ఎంత ము ఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమైన వన్నారు. ఈ కార్యక్రమంలో వ్యా యామ ఉపాధ్యాయుడు వీర రాఘవయ్య,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చిన్నకంబాలూరు లో ఉచిత వైద్యం శిబిరం

రుద్రవరం, జనవరి 04, మనం న్యూస్: మండల పరిధిలోని చిన్నకం బాలూ రు గ్రామంలో రుద్రవరం ప్రాథమిక వైద్య శాల వైద్యురాలు జ్యోత్స్న స్వర్ణల త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యో త్స్న స్వర్ణలత మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆమె గ్రామస్తులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్ర తతో ఆరోగ్యవంతంగా ఉండొచ్చని ఆమె తెలియజేశారు.గ్రామంలో చిన్నపిల్ల లకు, పెద్దలకు వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

1. కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?
1) ఎన్నికైన సభ్యులు
2) కో-ఆప్టెడ్ సభ్యులు
3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
4) మండలానికి చెందిన సర్పంచ్‌లు

2. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?
1) సిబ్బంది నియామకం
2) అకౌంట్ల తనిఖీ
3) నిధుల మంజూరు 4) పైవన్నీ

3. స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?
1) మింటో మార్లే చట్టం - 1909
2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
3) భారత ప్రభుత్వ చట్టం - 1935
4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947

4. ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?
1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
3) వసంతరావ్ నాయక్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

5. కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?
1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం

6. జతపరచండి
జాబితా-1
i) సామాజికాభివృద్ధి పథకం
ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
జాబితా - 2
a. 1959 అక్టోబర్ 2
b. 1993 ఏప్రిల్ 24
c. 1952 అక్టోబర్ 2
d. 1953 అక్టోబర్ 2
1) a-iv, b-iii, c-ii, d-i
2) a-iii, b-iv, c-i, d-ii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-i, c-iv, d-ii

7. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది

8. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?
1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
3) రాజ్యాంగపరమైన రక్షణ
4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు

9. పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?
1) దిలీప్‌సింగ్ భూరియా
2) దంత్‌వాలా 3) వివిస్ రమాదేవి
4) ఎం.టి.రాజు

10. జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?
1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)

11. కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు

12. పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?
1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
4) పైవన్నీ

13. గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

14. కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?
1) గ్రామ పారిశుధ్య నిర్వహణ
2) జనన, మరణాల నమోదు
3) శ్మశాన వాటికల నిర్వహణ
4) పైవన్నీ

15. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?
1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
2) కుల పంచాయతీల స్థాపన
3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన

16. పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్

17. 1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?
1) ఢిల్లీ 2) బాంబే
3) మద్రాస్ 4) హైదరాబాద్

18. కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?
1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
2) శాంతిభద్రతలను కాపాడటం
3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం

19. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?
1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
3) అకౌంటెంట్ జనరల్
4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు

20. గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?
1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది

21. కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?
1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను

22. మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?
1) కార్యనిర్వాహక విభాగం
2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
4) అర్ధ న్యాయ విభాగం

23. సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?
1) అవిశ్వాస తీర్మానం
2) మండల పరిషత్ తీర్మానం
3) గ్రామసభ తీర్మానం
4) జిల్లా కలెక్టర్ ఆదేశం

24. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు?
1) మండల వ్యవస్థ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ

25. నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?
1) రాష్ట్ర ప్రభుత్వ తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
4) పైవేవీకాదు

26. జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?
1) నియంత్రణ పనులు
2) సాధారణ నిర్వర్తిత పనులు
3) పై రెండూ 4) పైవేవీ కాదు

27. బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?
1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) గ్రామీణాభివృద్ధి పాలన
4) సమాజాభివృద్ధి కార్యక్రమం

28. కిందివాటిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?
1) సమాజాభివృద్ధి కార్యక్రమం
2) జాతీయ విస్తరణ సేవ
3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ

29. గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?
1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
3) కర్ణాటక 4) ఒడిశా

30. పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?
1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
4) భారత రాజ్యాంగం ద్వారా

31. 73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?
1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
4) పైవన్నీ

32. కిందివాటిలో సరైంది ఏది?
1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
4) పైవన్నీ సరైనవే

33. కిందివాటిలో సరైంది ఏది?
1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణి అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణి అని పిలిచేవారు
2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్ఠంగా ఉన్నట్లు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
4) పైవన్నీ సరైనవే

34. అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4;	2) 4;	3) 3;	4) 2;
5) 4;	6) 2;	7) 1;	8) 4;
9) 1;	10) 4;	11) 3;	12) 4;
13) 4;	14) 4;	15) 2;	16) 2;
17) 1;	18) 4;	19) 2;	20) 1;
21) 4;	22) 2;	23) 4;	24) 2;
25) 1;	26) 3;	27) 4;	28) 4;
29) 2;	30) 1;	31) 4;	32) 4;
33) 4;	34) 4.		

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజనీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను 'ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022'కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు
ప్రవేశపరీక్ష: జూలై 3, 2018
వెబ్‌సైట్: w

w

సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలి : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్యాపిలి, జనవరి 04, మనం న్యూస్ : ప్రజా సంక్షేమ పథకాల ఫలాలు మండలంలోని ప్రజలందరికి అందేలా చూడడం టీడీపీ లక్ష్యమని టీడీపీ జిల్లా కార్యదర్శి నాగేశ్వరయాదవ్ పేర్కొన్నారు. జన్మభూమి, మా ఊరు 5 వ విడుత లో బాగంగా ప్యాపిలి మండలంలోని జలదుర్గం, ఊటకొండ, మాధవరం గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఆ గ్రామ సభలలో ప్రజలకు ఏఏ పథకాలు అందుతున్నాయా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలలో వచ్చిన అర్జీలను పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం కేయి కృష్ణమూర్తి లక్ష్యమని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు శ్రీనివాసులు, రాఘవేంద్ర, టీడీపీ నాయకులు ఆదినాగరాజు, రమణా గౌడ్, ఎంపీటీసీ శివ, రామ్మోహన్, వ్యవసాయాధికారి అలిపీరా, వైద్యాధికారి చెన్నకేశవులు, వీఆర్వో మల్లారెడ్డి, తహశీల్దారు గోవిందుసింగ్, ఈవో ఆర్డీ ఐజయ్య, ఇతరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మహిళలు

వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు..



నింధితులను చూపుతున్న డీఎస్పీ వెంకటాద్రి

కర్నూలు, జనవరి 04, మనం న్యూస్ : కర్నూలు నగరంలో అసాంఘిక శక్తులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ గోపినాథ్ జెట్టి ఆదేశాల మేరకు గురువారం వ్యభిచార గృహాలపై పోలీసులు దాడులు నిర్వహించారు.మూడు బృందాలుగా ఎర్పడి తనిఖీలు నిర్వహించారు. మహిళా స్టేషన్ యస్ ఐ లు పీరయ్య ,చంద్ర,షీ టీమ్ యస్ ఐ విజయ లక్ష్మి దాడులు నిర్వహించారు.కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మారుతి లాడ్జ్ పై దాడులు నిర్వహించారు.అక్కడ విటుడు జగదీశ్ గౌడ్,లాడ్జ నిర్వాహకుడు అక్బర్ భాష,రమేష్,ఒంగోలు కు చెందిన ఆశలు పట్టుబడ్డారు.అలాగే బాలాజీ విల్లాస్ లోని ప్లాట్ లో తనిఖీ చేయగా అక్కడ బ్రోతలింగ్ హౌస్ ఆర్గనైజర్ మినగ మహేశ్వర్ రెడ్డి ,లింగాల మహేశ్వర్ రెడ్డి లక్ష్మిలు పట్టుబడినారు.అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్న అనిత సింగ్ ,భాను ,ఒక జువైనల్ లు పట్టుబడ్డారు.స్వాతి అనే మహిళా పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.అలాగే ఐ టి సి కంపెనీ వెనుక రాఘవేంద్ర నగర్ లో ఉన్న ఇంటిపై దాడి చేయగా ముగ్గురు ఆర్గనైజర్లు శారదా,సికిం దర్,సుజాత,విటులు హర్షవర్ధన్ రెడ్డి రాఘవేంద్ర కుమార్,తో పాటు అనంతపురం కు చెందిన కృష్ణ వేణి,మాధవి,నాగమణి లను పట్టుకొ న్నారు.వీరిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు మహిళా స్టేషన్ డిఎస్పీ వేంకటాద్రి తెలిపారు.ఈ దాడుల్లో షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమం

కొత్తపల్లె, జనవరి 04 (మనం న్యూస్) : ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేశారని నందికోట్కూరు టిడిపి ఇన్‌ఛార్జ్ శివానంద రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని శివపురం, గుమ్మడాపురం గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఫించన్లను మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులైన అందరికి ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డులు, ఇళ్లు టిడిపి హాయాంలోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం కుటుంబ వికాసం, సామాజిక వికాసం, వ్యక్తిగత వికాసం, విద్యా వికాసం మొదలైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకుని, స్వచ్ఛ గ్రామాలుగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుబ్బారావు, తాహశీల్దార్ రామకృష్ణ, ఎమ్‌పిడిఓ కమలాకర్, జడ్‌పిటిసి పురుషోత్తం రెడ్డి, తదితర అన్ని శాఖల అధికారులు, టిడిపి నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గోన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న శివానందరెడ్డి

ప్రజాప్రతినిధులను విస్మరించిన ఆదికారులు

హొళగుంద,జనవరి 4(మనంన్యూస్)ః జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ప్రాజాప్రతినిధును మండలాధికారులు విస్మరించారని జడ్‌పిటి సభ్యురాలు కురువ గంగమ్మ అయ్యాళప్ప గురువారం విలేకరులకు తెలిపారు.ఈ నెల2వ తేది నుండి కార్యక్రమం జరుగుతుందని ఏ గ్రామాల్లో కార్యక్రమం జరుగుతుందన్నా విషయం మాకు గానీ ఎంపిపికి గానీ తెలియలేదన్నారు.తమకు సర్క్యూలర్ పంపించలేదని అదికారులను సంప్రదిస్తే సమధానంలేదనిచెప్పారు.ప్రజాప్రతినిదిలెనా మమల్ని విస్మరించి కార్యక్రమాన్ని నిర్వహించడం అధికారులెకు తగదన్నారు.ఈ విషయం పై ఉన్నతాధికారులు విచారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సీపీఎం జీపు జాత



జీపుజాతలో మాట్లాడుతున్న దృశ్యం

ఆస్పరి, జనవరి 04, మనం న్యూస్ : సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10,11,12 వ తేదిలలో ఆలూరులో జరిగే జిల్లా 21 వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాలక్రిష్ణ పిలుపునిచ్చారు. ఆస్పరి, శంకరబండ, చిగిలి, చిరుమానుదొడ్డి, అరిగేర గ్రామాలలో సీపీఎం జీపు జాతను ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు జిల్లా మహాసభలకు వచ్చి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, సుంకన్న, రామాంజనేయులు, మల్లేషప్ప, ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి పంచాయతీ నూతన కార్యాలయం

ప్యాపిలి, జనవరి 04, మనం న్యూస్ : ప్యాపిలి మేజర్ గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనం తుది మెరుగులు దిద్దుకొని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఈ భవనం పై జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించను న్నారు. రూ.15 లక్షలు ఉపాధి హామి, రూ.10 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో అత్యంత ఆకర్షణీయంగా భవన నిర్మాణం జరిగింది. పంచాయతీ ఆవిర్భావం నుండి ఉన్న పాత భవనాన్ని కూల్చి ఆ స్థానంలో సర్పంచ్ గౌసియాబేగం నూతన భవనాన్ని నిర్మించారు. ఈ నెలలో డోన్ ఎమ్మెల్యే బుగ్గన చేతుల మీదుగా ఈ పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని వైకాపాకు చెందిన ప్యాపిలి సర్పంచ్ గౌసియాబేగం పేర్కొన్నారు.

వాస్తు లాభం టీడీపీ కా? వైకాపా కా?

ప్యాపిలి పంచాయతీ కార్యాలయానికి అనాధి నుండి ఒక కథ ఉంది. ప్యాపిలి పంచాయతీకి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికలలో గెలిచినా, ఓడినా వాస్తు దోషం పేరిట తరుచూ పంచాయతీ కార్యాలయంలో నిర్మాణాలు చేపట్టడం గత 20 సంవత్సరాలుగా ఆనవాయితీ. అయితే ఈ సారి సర్పంచుగా ఎన్నికైన వైకాపా మద్దతుదారులైన గౌసియాబేగం ఏకంగా పాతభవనాన్ని కూలి వేసి కొత్త భవనాన్నినిర్మించారు. గత ఎన్నికలలో టీడీపీని ఓడించినా కాంగ్రెస్ మద్దతు తో గెలుపొందిన ప్రస్తుత వైకాపా సర్పంచ్ గౌసియాబేగం వచ్చే ఎన్నికలలో బరిలో ఉండబోతున్నట్లు తెలిపారు. సక్రమమైన వాస్తుతో నిర్మించిన ఈ నూతన పంచాయతీ కార్యాలయ భవనం టీడీపీ కి కలిసివస్తొందా... వైకాపా కలిసివస్తుందో వచ్చే పంచాయతీ ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

ప్యాపిలిలో స్వచ్ఛ భారత్ పై జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



ప్యాపిలి, జనవరి 04, మనం న్యూస్ : మండల కేంద్రమైన ప్యాపిలిలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగపు విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛాభారత్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్యాపిలి పురవీధుల గుండా ఎంపీడీవో కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్, లెక్చరర్ లు వెంకట్, శ్రీనివాసులు, ఆంజనేయులు,శ్రీను, లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రాహన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

హొళగుంద,జనవరి 4(మనంన్యూస్)ః మండలంలోని ఎల్లార్తి గ్రామాల్లో గాది లింగప్పతాత మఠంలో ఉన్నా శరణుగాదిలింగప్పతాత విహ్రన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠనంగా శిక్షించాలని కురువ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కాళికప్రసాద్,నాయకులు దర్గన్న,బోజ్జన్న, మల్లికార్జున,గర్జన్న, మల్లయ్యలు గురువారం పోలీసులను కోరారు.భక్తితో పూజించే దేవుని విగ్రహాన్ని ధంసం చెయడం మనుషులకు మనసైనా ఉందానని ప్రశ్నించారు.అంరు పూ జించే తాత విగ్రహన్ని ధంసం చేసిన దుండగులకు ఆ దేవుడు గుణపాఠం చెబు తాడని చెప్పారు.కారకులైనవారిని పట్టుకుని శిక్షించాలని పోలీసులను కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం



మంత్రాలయంలో బహిరంగమలవిసర్జనపై జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ర్యాలీ



సౌలహళ్లి గ్రామంలో ఎంపీపీ పాఠశాల ఆవరణలో స్వచ్ఛతలో భాగంగా రంగవళ్లులు వేస్తున్న చిన్నారులు

మంత్రాలయం ప్రతినిధి జనవరి04(మనంన్యూస్)ః మంత్రాలయం మండల పరిధిలోని పలుగ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపరిపూర్ణ ఆరోగ్యం కార్యక్రమం లో భాగంగా మంత్రాలయం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ విద్యార్థులు స్థానిక రాఘవేంద్రనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో మార్పు అవసరమన్నారు. మార్పు రావాలంటే వారికి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామాల్లో దాదాపు 80 శాతం గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నా వాటిని వినియోగించుకోవడం లేదన్నారు. ఆరుబయట బహిరంగమలవిసర్జన చేయడం జరుగుతోందన్నారు. ఈ విధానానికి ప్రజలు స్వస్తి పలికినరోజుల 50 శాతం స్వచ్ఛతకు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. ప్రతి వ్యక్తి బహిరంగమల విసర్జనకు స్వస్తి పలకాలన్నారు. అంతే కాకుండా ముందుగా మన ఇంటిని, మన ఇంటి పరిసరాలను, గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకొనేదిశగా అడుగులు వేయాలని ప్రిన్సిపాల్ పిలుపు నిచ్చారు. ఆధ్యాత్మిక చరిత్రలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్న మంత్రాలయం పుణ్యక్షేత్రాన్ని ప్రజలంతా సమిష్టిగా స్వచ్ఛమంత్రాలయంగా తీర్చిదిద్దేదిశగా కృషిచేయల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపాల్ రమేష్ స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధ్యాయుల నేతృత్వంలో పరిసరాల శుభ్రత, ప్రజావగాహన ర్యాలీలు జరిగాయి. పాఠశాలల్లో విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతలో భాగంగా చేతులు శుభ్రం చేసుకోవడం జరిగింది.



మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందామంటూ తుంగభద్ర జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

అభివృద్ధే జన్మభూమి లక్ష్యంః మాండ్ర



ట్రాక్టర్ పంపిణీ చేస్తున్న మాండ్ర



రేషన్, ఫించన్‌లను పంపిణీ చేస్తున్న నాయకులు

పాములపాడు, జనవరి 04, మనం న్యూస్ః గ్రామాల అభివృద్ధే జన్మభూమి ధ్యేయమని నందికోట్కూర్ నియోజక వర్గ టీడీపీ ఇంచార్జీ మాండ్ర శివానంద రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత లోటు బడ్జెట్‌లోను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవెర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రైతుల రుణమాపీ, డ్వాక్రా సంఘాల రుణమాపీలో పాటు అనేక సంక్షేమ పథకాలను టిడిపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.రూ.200ల ఫించన్‌ను రూ.1000కి పెంచడంతో పాటు ప్రతి నెల 1వ తేదిన ఫించన్ పంపిణీ చేస్తున్నామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజిలనునిర్మించి, రైతులకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఎత్తిపోతల పథకాలను నిర్మించి పంటలకు నీరు అందించిన ఘనత టిడిపీకే దక్కిందన్నారు. అర్హులైనా వారికి రేషన్, ఫించన్‌లు పంపిణీ చేశారు. అలాగే చంద్రన్న రథం భాగంగా ట్రాక్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోనందికోట్కూర్ మార్కెట్ యార్డు చైర్మెన్ రమణరెడ్డి, టిడీపీ ఇంచార్జీ హరినాద్ రెడ్డి, వెంకటేశ్వర రావు, జయసింహ రెడ్డి, శివ శంకరస్వామి, బాలీశ్వర రెడ్డి, తిమ్మా రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

కళశాలలో మంచి నీటి సౌకర్యానికి సహకారించండి

హొళగుంద,జనవరి 4(మనంన్యూస్)ః ప్రభుత్వ జూనియర్ కళశాల్లో మంచి నీటి వసతికి తమ సహకారాన్ని అందించాలని కళసాల ప్రన్సిపాల్ సంతోషి,రిటెర్డు ప్రిన్సిపాల్ వీరసేనారెడ్డి,కళశాల కమిటి సభ్యుడు సంజీవరెడ్డిలు గురువారం కర్నూల్ పార్లమెంట్ సభ్యురాలు బుట్టారేణుకను కలిసి విన్నమించారు.కళాశాల్లో దాదాపు 300 మంది విధ్యార్థులు చదువుకుంటున్నారన్నారు .విధ్యార్థులకు మంచి నీ సౌకర్యం లేకపోవడంతో గ్రామ పంచాయితి అధికారుల ద్వారా ట్యాబు నిర్మించుకున్నాట్లు తెలిపారు.మంచి నీటికి సిన్‌టెక్ ట్యాంక్, అండర్ గ్రౌండ్ ఫెప్‌లెన్ నిర్మించేందుకు తమవంతుగా సహకారమే అందించాలని కోరారు.ఈ మేరకు ఎంపి బుట్టా సానుకులంగా స్పందించి నట్లు వారు తెలిపారు.



చెంబు చచ్చింది ... మరుగుదొడ్డి నిలిచింది

కర్నూలు (కార్పొరేషన్), జనవరి 04, మనం న్యూస్ : జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా బహిరంగ మల మూత్ర విసర్జన చేయబోమంటూ గురువారం మున్సిపల్ అధికారులు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో విద్యార్థులు చెంబు చచ్చింది... మరుగుదొడ్డి నిలిచింది అనే నినాదంతో పెద్ద మార్కెట్ నుండి చిన్న మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, పురపాలక జాయింట్ డైరెక్టర్ రమణి, మున్సిపల్ కమీషనర్ హరినాథ్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయమంటు విద్యార్థులతో చెంబు శవయాత్ర నిర్వహించారు. అలాగే మరుగుదొడ్డి ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో మరుగుదొడ్లు లేని వారందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

జన్మభూమిమాఊరు కార్యక్రమాలు



బాలింతలకు బాలామృతం బ్యాగులు పంపిణీ చేస్తున్న నోడల్ ఆఫీసరు బాలునాయక్ తదితరులు

మంత్రాలయంప్రతినిధిజనవరి04(మనంన్యూస్)ః మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం, చెట్నేపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమిమాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా నోడల్ ఆఫీసర్ బాలునాయక్, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. మాధవరంలో ఎంపీడీఓ మధుసూధనరెడ్డి, చెట్నేపల్లిలో తహశీల్దారు పద్మనాభరావుల నేతృత్వంలో ఈ కార్యక్రమా లు కొనసాగాయి. ఈ సందర్భంగా మాధవరంలో 649, చెట్నేపల్లిలో 75 మొత్తం 848 ధరఖాసులు పింఛన్లు, రేషన్‌కార్డులు, నివేశనస్థలాలకు సంబంధించి ఆయా గ్రామాల ప్రజలనుంచి అధికారులకు అందాయి. అనంతరం బాలింతలకు బాలామృతం బ్యాగులను, రేషన్ కార్డు వినియోగదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజరు భాగ్యలక్ష్మి నేతృత్వంలో గర్భవతులకు సీమం తం చేయడం జరిగింది. మాధవరంలో సర్పంచు రఘునాథరెడ్డి, ఎంపీ టీసీ అమరనాథరెడ్డి, పంచాయతి కార్యదర్శి, వీఆర్వో, ప్రజలు పాల్గొ న్నారు. అదే విధంగా చెట్నేపల్లిలో ఎంఈఓ ఈరన్న, ఈఓపీఆర్డీ మల్లిఖార్జున, సర్పంచు పార్వతి, టీడీపీ నాయకుడు వెంకటేష్, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ పై ర్యాలీ



ర్యాలీ చేస్తున్నా కళశాల విధ్యార్థులు

హొళగుంద,జనవరి 4(మనంన్యూస్)ః స్వచ్ఛా భారత్ కార్యక్రమం పె గురువారం ప్రభుత్వ జూనియర్ కళశాల అధ్యాపకులు,విధ్యార్థులు గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గ్రామ పురవీధులగుండా తిరుగుతు స్థానిక బస్టాండ్ మానవహారం చేశారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగతమరుగుదోడ్లను నిర్మించుకోవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫిసర్ చెన్నబసయ్య,అధ్యాపకులు విజయ్‌బాబు, రమేష్,మల్లికార్జున,శ్రీధర్ విధ్యార్థులు పాల్గొన్నారు.

ఇస్కాల జన్మభూమి కార్యక్రమంలో సమస్యల వెల్లువ

9నెలలు అయిన

బావి పూడిత బిల్లులు రాలేదు

పాములపాడు, జనవరి 04, మనం న్యూస్ః మండలంలోని ఇస్కాల గ్రామంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారించాలంటూ ఎమ్మెల్యే ఐజయ్యకు, జెడ్‌పిటిసి దుష్యంత్ రెడ్డికి విన్నపించుకుని, అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. గురువారం ఇస్కాల గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తమ సమస్యలు నెలలు, సంవత్సరాలు గడుస్తున్న పరిష్కరించడం లేదని అధికారులను నిలదీశారు. ఉపాది హామి బిల్లులు రావడం లేదని, జాబ్ కార్డుల కోసం ఆఫీసు చుట్టూ తిరుగుతున్నామన్నారు. 9నెలలుగడిచిన బావి పూడిత బిల్లులు రాలేదని రైతులు అన్నారు. అంగన్ వాడి సెంటర్‌లో ఒక నెల కోడి గ్రుడ్లు పిల్లలకు ఇవ్వలేదని తల్లిదండ్రులుతెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేవని కొత్తగా మంజూరు చేయాలని, విద్యార్థులు ఎక్కువగా ఉండటం వల్ల తరగతుల గదులు సరిపోవడం లేదని ఐదు గదులు పెంచాలని హెడ్మాస్టర్ తెలిపారు.





అధికారులను నిలదీస్తున్న ప్రజలు, చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్‌పిటిసి

ఎంపిఎం మధుబాబు మాట్లాడుతూ గ్రామంలో 56పొదుపు గ్రూపులు గాను 42 గ్రూపులకు వడ్డీ లేని రుణాలు మంజూరు అయినట్లు తెలిపారు. బాండులు వెంటనే పంపిణీ చేశారు. సుభాన్ అనే మతిస్థిమితం లేని వ్యక్తికి ఫించన్ ఇవ్వడంలేదని తెలిపారు. మొక్కజోన్న పొలాల్లో అడవి పందులు తిరుగుతూ పొలం నాశినం చేశాయని పారెస్టుఅధికారులు పట్టించుకోవడం లేదని రైతులు అధికారులను నిలదీశారు. 2014లో ఆన్‌లైన్‌లో ఎక్కించి అధికారులు పత్రాలు ఇచ్చిన ఇంత వరకు ఇల్లు మంజూరు కాలేదని మండల అధికారిని నిలదీశారు. ఇస్కాల గ్రామానికి చెందిన ఇంటి బిల్లులు చెలిమిల్ల గ్రామానికి చెందినవారి అకౌంట్‌లో పడ్డాయన్నారు. గతంలో మంజూరౌయిన ఇల్లులకు 2సం.రాలు గడిచిన బిల్లులు రాలేదని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులను త్వరలో పరిష్కారం అయేలా కృషి చేస్తామని ప్రజలకు తెలిపారు. ఎంఎల్‌ఎ ఐజయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 600హామిలు ఇచ్చారని ఇంత వరకు నెరవేర్చ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామస్థులు పాల్గోన్నారు.

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం పాటుపడతా..



జన్మభూమి... మా ఊరు కార్యక్రమంలో డి.విష్ణువర్ధన్‌రెడ్డి

సి.బెళగల్ ,జనవరి 04 (మనం న్యూస్) : మండల పరిదిలో గల పలుకుదొడ్డి గ్రామపంచాయితీనందు జన్మభూమీ... మా ఊరు కర్యాక్రమం ఆగ్రామ సర్పంచు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదిగా టిడిపి కోడుమూరునియోజకవర్గం ఇంచార్జి డి.విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధికై తాను పాటుపడతానని ఆయన అన్నారు.వికలాంగులకు ,వితంతువులకు ఫించన్లు ఇచ్చిన ఘనత మాదేని ఆయన అన్నారు. వడ్డిలేని రుణాల పత్రాలను మరియు విద్యార్థుల స్కాలర్ షిప్‌ల చెక్‌లను లబ్దిదారులకు ఆయన అందజేశారు. చెరువుకు నీళ్ళు ఇప్పించామని తెలిపారు. అనంతరం చంద్రన్న కానుకను అందజేశారు. ఈ కార్యక్రంలో సర్పంచు మునిస్వామి ,అనుగొండ గంగాదర్, జడ్‌పిటిసి , యల్‌యల్‌సి చైర్మెన్ చిన్నకొండన్న, టిడిపి నాయకులు సోముడు ,జయరాముడు తదితరులు టిడిపి నాయకులు మరియు మండల యంఆర్‌ఓ యన్‌అన్వర్‌హుసేన్ , స్పెషల్ ఆఫీసర్ ప్రసాదరావు,తదితర మండల అధికారులు పాల్గోన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి



పసుపు కుంకుమ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

బండిఆత్మకూరు, జనవరి 4 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని అమరావతి డీఐజీ, స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్‌రావు సూచించారు. మండల పరిధిలోని పెద్దదేవలాపురం, బోధనం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి సభలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యపానం, ధూమపానాలకు యువకులు, గ్రామస్తులు దూరంగా ఉండాలన్నారు. రుణమాఫీకి సంబంధించి పొదుపు మహిళలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారికి పసుపు,కుంకుమ పత్రాలను అందజేశారు. వ్యవసాయంపై రైతులు, వివిధ రకాల పింఛన్లు, ప్రభుత్వ పథకాల పనితీరుపై ఆరా తీశారు. అనంరతం ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాలింతలకు శ్రీమంతం చేశారు. రైతులకు స్ప్రేయర్లు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నర్సిరెడ్డి, ఎంపీడీఓ సుబ్బమ్మ, ఏపీఓ శ్రీకళ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఈలు వాసుదేవుడు, సుబ్రమణ్యం, వెంకటరెడ్డి, వైద్యాధికారులు రాకేష్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఎస్‌డీపీఓ క్ష్మీకుమారి, తహశీల్దార్ సుధాకర్, ఏసీ దానం, ఏపీఎం సుందరం, బోధనం సర్పంచ్ మల్లేశ్వరరెడ్డి, వర్క్ ఇన్స్‌పెక్టర్లు చెన్నయ్య, ఫారెస్టు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోండి



సీఎం సందేశాన్ని ఆలకిస్తున్న అధికారులు, పొదుపు మహిళలు

బండిఆత్మకూరు, జనవరి 4 (మనం న్యూస్): గ్రామంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రత్యేకాధికారి వాసుదేవుడు, షుకూర్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడారు. ముందుగా అధికారులు, పాఠశాల విద్యార్థులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీవీ ద్వారా సీఎం సందేశాన్ని వినిపించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అధికారులు గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామ వీధుల్లో 'చెంబు యాత్ర' చేపట్టి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామరైతులు, పొదుపు మహిళలు, వ్యవసాయ కూలీలు, ఆశా కార్యకర్తలు, ఉపాధి కూలీలు, సాధికార మిత్ర తదితరులు పాల్గొన్నారు.

నిరసనలు మధ్య జన్మభూమి- మాఊరు

గూడూరు, జనవరి 04, మనం న్యూస్ః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిరసనల మధ్య కొనసాగింది. గురువారం పట్టణంలోని తూర్పు బీసీ కాలనిలో 4,5 వార్డులలో ఆయా కౌన్సలర్ల అధ్యక్షతన జన్మభూమి మాఊరు సభ నిర్వహించారు. ఉదయం 4వ వార్డులో జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కాగా ఆ కాలనికి చెందిన కాంగ్రేస్ పార్టికి చెందిన కౌన్సలర్ చరణ్‌కుమార్ సభను అడ్డుకొని అధికారులకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ సందర్బంగా చరణ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు విడతలుగా అర్జీలు ఇస్తునే ఉన్నాం. కాని అదికార పార్టి నాయకుల పనులు చేస్తు ఇతరులకు మొండి చేయ్యి చూపిస్తున్నారని వారు మండి పడ్డారు. రేషన్ కార్డుల కోసం అధికారుల చుట్టు తిరగిన ఎవరు పట్టించుకోవడం లేదని వారు సమావేశంలో వాపోయారు. అనంతరం మధ్యాహ్నం 5వ వార్డు కౌన్సలర్ సునందమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలతో వైస్ చైర్మెన్ రామంజినేయులు, మాజీ జెడ్పటీసీ సభ్యులు ఎల్ వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటి సభ్యులు నాగరాజు, ఉగ్ర తధితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులకు 6 నెలల నుండి జీతాలు లేవు

- **సమస్యలు పరిష్కరించడంలో ఆస్పత్రి, జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలం**
- **సెక్యూరిటిగార్డుల దీక్షకు సిఐటియుసి నాయకులు మద్దతు**

కర్నూలు, జనవరి04, మనం న్యూస్: నగరంలోని ప్రభుత్వ సర్వజన హస్పత్రిలో పని చెస్తున్న సెక్యూరిటి గార్డులకు గత 6 నెలల నుండి జీతాలు చెల్లిండం లేదని, వారిక జీతాలు చెల్లించడంలో హస్పత్రి అధికరాలు, జిల్లా యంత్రంగాం పూర్తిగా విఫలం అయిందని సిఐటియుసి నాయకులు విమర్శించారు. సెక్యూరిటి గార్డు చెస్తున్న దీక్షలకు సిఐటియుసి నాయకులు, వ్యవస్యా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.నాగేశ్వరరావు, నారాయణ, మద్దతు పలికుతూ వారు మాట్లాడుతూ చాలిచాలని జీతాలతో పనిచేస్తున్న సెక్యూరిటి గార్డులకు జీతాలు చెల్లించక పోవడం చాలా చిగ్గ చెటు అని, 8 రోజుల పాటు హస్పత్రి అవరణంలో నిరసన తెలుపుతున్న అధికారులు స్పందించకపోవండం చాలా చిగ్గ చెటు అని, వెంటనే అధికారులు స్పందిచి సమస్యలను పరిష్కరిచాలని వారు కోరారు. ఈ కార్యక్రమం శ్రీనివాస రావు అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి ప్రభాకర్ పూలమాలలు వేసి శిభిరాన్ని ప్రారంభించారు.

అర్హత వున్నవారందరికీ సంక్షేమ పథకాలు



జన్మభూమి కార్యక్రమంలో మాట్లడుతున్న మాండ్ర వివానందరెడ్డి

బాలింతలకు పౌష్టికాహరం పంపిణి చేస్తున్న మాండ్ర



నందికొట్కూరు, జనవరి 04, మనంన్యూస్ : తెలుగు దేశం ప్రభుత్యంలో అర్హత వున్నవారికి అందరికి సంక్షేమ పథకాలు అందుతావనిటిడిపి ఇన్‌చార్జీ మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. 9,11,వార్డులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రజలసమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈసందర్భముగా ప్రభుత్య పథకాల గురించి వివరించారు. చంద్రన్న బీమా చేసి వారికి బాండ్లను పంపిణి చేశారు,బాలింతలకు పౌష్టికాహరం అందజేసారు. ఈకార్యక్రమంలో డిఈ నాగభూషణం రెడ్డి,కౌన్సిలర్లు శ్రీనివాసులు, గీతారాణి, సూపరుబజారు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైద్యసిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మణిగాంధి



జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ప్రజాప్రతి నిధుల ఐక్యతతో గ్రామాల అభివృద్ధి

పెంచికలపాడు జన్మభూమిలో ఎమ్మెల్యే యం.మణిగాంధి

గూడూరు, జనవరి 04,మనం న్యూస్ః ప్రభుత్వం నిరుపేదల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధికి సంబందించిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని ఎమ్మెల్యే యం మణిగాంధి స్పష్టం చేసారు. ఐదవ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో సర్పంచు పుల్లమ్మ అధ్యక్షతన జరిగే జన్మభూమి సభలో ఎమ్మెల్యే మణిగాంధి, మాజి ఎమ్మెల్యే కొత్తకోటప్రకాష్‌రెడ్డి, నియోకవర్గ డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున, రాష్ట్ర హెల్త్ కమీషనర్ విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు బికే నాగజ్యోతి, మండల అధ్యక్షురాలు కే ఈశ్వరమ్మ, టీడీపీ సీనియర్ నాయకలు డి సుందరాజు ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట డైరెక్టర్ సత్రం రామకృష్ణుడు, జన్మభూమి కార్యక్రమం ప్రత్యేక అధికారి కళ్యాణ్ పాల్గొన్నారు. జన్మభూమి సభలో ముందుగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ఆయా శాఖల అధికారులు వేధికలో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మణిగాంధి మాట్లాడుతూ టీడీపీ ప్రజాప్రతినిధులు ఐక్యతతో గ్రామాల అభివృద్ధికి సహకరించినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని వారు తెలియజేసారు. స్థానిక ఎంపీటీసీ, సర్పంచు, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు కలసికట్టుగా ప్రజలకు సేవలందించి ప్రజల్లో స్థిరస్థాయిగా నిలవాలని వారన్నారు. కొత్తకోట ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంలో గూడూరు నుండి కొత్తకోట గ్రామం వరకు రోడ్డు నిర్వాణానికి రూ. 9 కోట్ల నిధులతో టెండర్ పూర్తైందని సంక్రాంతి తరువాత పనులు ప్రారంభిస్తున్నట్లు సమావేశంలో గుర్తు చేసారు . డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ నెల 11 లోపే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన లబ్దిదారులు జన్మభూమి కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకుని లబ్దిపొందవచ్చన్నారు. అలాగే కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు, విధ్యార్థులకు స్కాలర్‌షిప్, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేసి సంప్రదాయ వస్తువులను మహిళ అధికారులు అందజేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివశంకర్ నాయక్, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరెడ్డి, ఏఓ మాధురి, పిఆర్‌ఏఈ రాంమోహన్, గూడూరు టీడీపీ నాయకులు నాగప్పయాదవ్, హనుమంతు, కో-అప్షన్ సభ్యులు డాభ దస్తగిరి, మాజి సర్పంచు సుంకయ్య, ఉప సర్పంచు బజారి, సోసైటి బ్యాంక్ డైరెక్టర్ బ్రహ్మయ్య, ఐసీడిఎస్ కళ్యాణి, వెలుగు ఏపిఎమ్ శ్రీనివాసగౌడు, మాజీ ఎంపీటీసీ కృష్ణ, టీడీపీ నాయకులు గుడిపాడు మహేశ్వరెడ్డి, పంచాయితీ సెక్రేటరి గట్టన్న, ఏపిఓ విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ఇరుముడితో బయలుదేరిన స్వాములు

దేవనకొండ, జనవరి 04, మనం న్యూస్ : మండల కేంద్రమైన దేవనకొండ నందు అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప స్వాములు ఇరుముడితో గురువారం శబరిమలకు బయలుదేరారు.స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర గత నెల రోజులకు పైగా అయ్యప్ప స్వామి మాల ధరించి నిష్ఠ నియమము పాటించి భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు.అయితే గురువారం వారిని వారి కుటుంబ సభ్యులు బందువులు వచ్చి డ్రమ్స్ మేళ తాళాలలతో ఘనంగా సాగనంపారు.స్వామి వారికి ప్రయాణ సమయంలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తిరిగి గమ్యానికి చేరుకోవాలని దేవున్ని ప్రార్థించారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి



పారిశుధ్య పనులు చేయిస్తున్న దృశ్యం

దేవనకొండ, జనవరి 04, మనం న్యూస్: గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి విమల గ్రామ సర్పంచ్ క్రిష్ణవేణి సూచించారు.గురువారం మండల పరిదిలోని నెల్లిబండ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కాలువలు పూడితీత పనులు పారిశుధ్య పనులు చేయించారు.ఈ సందర్భంగా మల్లిఖార్జున గౌడ్ మాట్లాడుతూ ప్రతి నెలా గ్రామంలోని పారిశుధ్య పనులలో బాగంగా గురువారం గ్రామంలో పారిశుధ్య పనులను చేయించడం జరిగిందన్నారు.అలాగే గ్రామంలోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు.కావున ప్రతి ఒక్కరు ఈ సూచనలు పాటించి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి: సిపియం



వినతి పత్రం అందజేస్తున్న సిపియం నాయకులు

కొత్తపల్లె, జనవరి 04 (మనం న్యూస్) : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపియం సింగరాజు పల్లె గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం గుమ్మడాపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నోడల్ అధికారికి వినతి పత్రం అందజేశామని సిపియం మండల కార్యదర్శి ఎన్.స్వాములు, గ్రామ శాఖ కార్యదర్శి దాసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గంగరేగు వాగు చెరువు నిర్మాణం పూర్తయిన పంట కాల్వలు లేకపోవడం వ ల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. శివపురం ఎత్తిపోతల పథకం క్రింద 4500 ఎకరాలు సంగమేశ్వరం ఎత్తిపోతల ద్వారా 4000 ఎకరాలకు నీటి పారుదల అవకాశం ఉన్నప్పటికి సాగునీరు సరిగా అందడం లేదన్నారు. పంట కాల్వలు కుడా ఏర్పాటు చేయలేదన్నారు. మెట్ట భూములకు కొత్త డిసిలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగరాజుపల్లె స్మశానం దగ్గర లోతైన కాల్వ ఉండడం వల్ల శవాలను తీసుకుపోవడానికి ఇబ్బందిగా ఉందని కల్వర్టును నిర్మించాలని అన్నారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.

మునగాల ఎత్తిపోతలకు జీడీపీ నీరు



గూడూరు, జనవరి 04, మనం న్యూస్ః ఆయకట్టు రైతుల పొలాలను కాపాడెందుకు గాజులదిన్నే ప్రాజెక్ట నుండి మునగాల ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్‌కు నీటిపారుదల శాఖ అధికారులు సాగు నీటిని గురువారం విడుదల చేసారు. మునగాల ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు సుంకేసుల డ్యాం నుండి సరఫరా అవుతున్న నీటి పైపులు లీక్‌లు కారణంగా ఆయకుట్ట రైతులకు రావల్సిన సాగు నీరు నిలిచి పోయింది. తద్వారా ఇటీవల గూడూరు, మునగాల, ఆర్ కానపురం రైతులు సాగు నీరు అందించి పంటలను కాపాడవాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన కలెక్టర్ గాజులదిన్నే నుండి నీటిని విడుదల చాయాలని నీటి పారుదల శాఖ ఎస్‌ఇ రామచంద్రరెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో నీటి విడుదల చర్యలు తీసుకున్నట్లు ఇరిగేషన్ ఇన్‌ప్పెక్టర్ రామేశ్వరెడి, సిబ్బంది తధితరులు తెలిపారు.

అంతరాష్ట్ర వాలీ బాల్ ను ప్రారంభించన జగన్మోహన్‌రెడ్డి

ఎమ్మిగనూరు, 4(మనం న్యూస్) శ్రీ నీలకంతేశ్వర రథోత్సవం సందర్బాంగా ఎర్పాటు చెసిన అంతరాష్ట్ర వాలీ బాల్ టోర్లమెంట్ ను వై,ఎస్.అర్ .సీ.పి, ఎమ్మిగనూరు నియోజక,ఇన్‌చార్జి జగన్మోహన్ రెడ్డి. ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ.. గెలుపు ఒటమి సహజమెనని.గెలుపోందిన వారు .అనందం కోంతసేపు వరకు మా త్రమే ఉంటుంది. ఒటమి ని పోందిన వారు అనుక్షణం తనకు ఎవ్వరు సాటి రాకుడదని.ఎవ్వరు ఉహించని విదంగా గెలవాలని అనునిత్యం గెలుపు వైపే ఎక గ్రతతో ఉంటారన్నారు, ఆటను ఆటగానే చుడాలన్నారు.తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తె మరెన్నో పథకాలను కూడా. ప్రవేశ పెడతామన్నారు.ఈ కార్యా క్రమంలో బుట్ట రంగయ్యా. రియాజ్. శ్రీనువాసు రేడ్డి. సయాద్ చాందు భాషా మహ బూబ్, రామ క్రాష్ణ గౌడు.నజీర్., తదితరులు పాల్గోన్నారు.

సీజనల్ హాస్టల్ ప్రారంభం



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న తబ్రేష్

ఆత్మకూరు, జనవరి 04 (మనం న్యూస్) : పట్టణంలోని లక్ష్మినగర్‌లో సీజనల్ హాస్టల్‌ను వ్యాపారవేత్త శివపురం తబ్రేష్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిల్లల విద్యా వికాసం కోసం సీజనల్ హాస్టళ్ళు తోడ్పడుతాయని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధి కోసం వలస వెళ్ళటం వలన విద్యార్థులు వారాఇ వెంట వెళ్ళి పాఠశాలకు వెళ్ళకుండా స్కూలు మానేస్తున్నారని తెలిపారు. వీరి కొసం సీజనల్ హస్టల్‌ను ప్రారంభించిందని అన్నారు. పేద పిల్లలు తెలివైనవారిని, అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసి ఉత్తమ పౌరునిగా తీర్చి దిద్దవలసిన బాద్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎల్.ఎమ్.రవి, ఎమ్.పి.పి.స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వి.బాలస్వామి, 5 వ వార్డు ప్రధానోపాధ్యాయులు రఘుస్వామి, వెంకటాపురం స్కూల్ శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు జనార్దన్ రావు, జాకీర్, ముర్తుజాబి, రమిజా బీ, శివపార్వతులు పాల్గోన్నారు.

సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఐజీ ఇక్బాల్ , శ్రీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు (కార్పొరేషన్), జనవరి 04, మనం న్యూస్ : కర్నూలు నగరాన్ని సమస్యలు లేని సగరంగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 7,8,9 వార్డులలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో ఇళ్లు లేని పేదవారు అంటూ ఉండకూడదని అందరికీ ఇళ్లు ఏర్పాటు చేయడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి నగరాన్ని పరిశుభ్రతా నగరంగా తీర్చిదిద్దాలన్నారు. వార్డులలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే నెలలోపు పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పింఛన్, పక్కాఇళ్లు ఖచ్చితంగా అందజేస్తామన్నారు. నగరంలోని మున్సిపల్ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుకు తయారుచేస్తామన్నారు. రద్దీ ఉండే చిన్న చిన్న మార్కెట్ ప్రాంతాలలో రోడ్లను సౌకర్యవంతంగా వెడల్పు చేస్తామన్నారు. రోడ్డు వెడల్పుకు ప్రజలు సహకరించి కొంత స్థలాన్ని ఇచ్చేందుకు సిద్దంగా ఉండాలన్నారు. అనంతరం రాష్ట్ర పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి మాట్లాడుతూ ప్రజలందరు పురసేవ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టు తిరగకుండా ఈ పురసేవ యాప్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చన్నారు. ఆ సమస్యలను సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేస్తారన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. మీ ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుంటే నగరం కూడా శుభ్రంగా ఉన్నట్టేనని ఆయన అన్నారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పురపాలక సంఘ సిబ్బందికి సహకరించాలన్నారు. నగరంలో అర్హత ఉన్న వారందరికీ పింఛన్ లు అందజేస్తామన్నారు. సాధికార మిత్రలందరు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఐజీ ఇక్బాల్ చేతుల మీదుగా చంద్రన్న బీమా కార్డులను మరియు అర్హత కల్గిన వారికి రేషన్ కార్డులను అందించడం జరిగింది. అలాగే ఆ వార్డులలోని గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. గర్భిణీలకు కేంద్రప్రభుత్వం రూ.6 వేలు పోషకాహారం కోసం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ హౌసింగ్ మరియు ఇతర శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నేతలు, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం సీఎం 18 గంటలు పనిచేస్తున్నారు

నాలుగేళ్లలో సమస్యలన్నీ పరిష్కారం.. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు




సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు, చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం

ఆదోనిరూరల్ జనవరి4 (మనం న్యూస్): ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు పనిచేయడమే కాకుండా అధికారులు, నాయకులతో కూడా పనిచేయిస్తున్నారని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆరేకల్ గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల రుణమాఫి, చంద్రన్న బీమా, డ్వాక్రా రుణాలు, అర్హులైన ప్రతిఒక్కరికి ఎన్టీఆర్ గృహాలు ప్రవేశపెట్టి అందరికి అందే విధంగా చేశారన్నారు. ఎవరైనా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే అర్జీల రూపంలో దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. దేశంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. అందుకు అధికారుల సహాయ సహకారాలు బాగున్నాయని అన్నారు. ఆదోని నియోజకవర్గంలో ఏ వార్డుకు వెళ్లినా, ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి ఒక్క సమస్య కూడా రావడం లేదని తెలిపారు. అక్కడక్కడా పించన్లు కోసం కొంత మంది దరఖాస్తులు ఇస్తున్నారని అందులో కూడా ఆధార్ కార్డు, రేషన్‌కార్డు లలో వయస్సు తప్పిదాలు ఉన్నాయని అందుచేత వారికి పింఛన్ మంజూరు కాలేదన్నారు. ఈ సమస్యను త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రధానంగా చంద్రన్న బీమా ప్రజలకు చాలా మేలు చేస్తుందని రూ.15 చెల్లిస్తే సాధారణ మరణానికి 2లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి 5లక్షలు ఇచ్చే పథకం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ప్రతిఒక్కరు ఈ బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతి భవనాలు లేని గ్రామాలలో రూ.15లక్షలతో భవనాలు నిర్మిస్తామని అలాగే అంగన్‌వాడి భవనాలు లేని గ్రామాలను గుర్తించి మంజూరు చేశామన్నారు. కొన్ని గ్రామాలలో స్థల సమస్య కారణంగా నిర్మాణాలు చేపట్టలేకపోయామని త్వరలోనే ఆ గ్రామాలలో కూడా నిర్మాణం చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా ఆరేకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతి కార్యాలయం ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో తహశీల్దార్ శ్రీనాధ్ బృందం పర్యటించి జన్మభూమి కార్యక్రమం నిర్వహించి చంద్రన్న కానుకలు, స్కాలర్‌షిప్‌లు, బీమా చెక్కులు అందజేశారు. నాగలాపురం గ్రామంలో ఏపిడి మల్లేశ్వరి బృందం ఈ కార్యక్రమం చేపట్టింది. క పటి గ్రామంలో ఎంఈవో శివరాములు బృందం కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను స్వీకరించి వాటి పరిష్కార మార్గాలు చూపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫుడ్ కార్పోరేషన్ మెంబర్ గుడిసె కృష్ణమ్మ, నోడల్ అధికారి రమణయ్య, ఎంపిడివో కృష్ణియానమ్మ, ఈవోఆర్‌డి రామాంజినేయులు, ఆయా శాఖల అధికారులు రామచంద్ర, వర్మ, సిడిపివో శాంతిదుర్గ, ఏవో పాపిరెడ్డి, శ్వేత, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, ఎంపిపి పద్మావతి, సర్పంచ్‌లు ధనలక్ష్మి, ధన్‌శింగ్, ఎంపిటిసి మాధవి, గోవిందమ్మ, సాదేశ్, రాముడు, ఓంకార్, రామన్న, నాయకులు దేవేంద్రప్ప, ఫకృద్దిన్, రామస్వామి, మురళి, నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాధక్రిష్ణ



హొళగుంద,జనవరి 4(మనంన్యూస్)ః రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భాధిత కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని సిపిఎం జిల్లాకార్యవర్గ సభ్యులు పిఎస్ రాధక్రిష్ణ, రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నాహౌతూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోత్తపేట గ్రామానికి చెందిన భాధిత కుటుంబ సభ్యులను గురువారం వారు పరమార్శించారు. రాధక్రిష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించలేక పోవడంతో కూలీ చేసుకుని బ్రతకడానికి సుగ్గికి వలస వేళ్ళిన వారు ఇలా దుర్మణం పాలెనందుకు భాధకరమన్నారు.అనేక మంది పోలం జీవనంకాకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వేళ్ళుతు న్నారన్నారు.ప్రభుత్వం ఎలాంటి పనులు కల్పింలేకపోతున్నారని విమర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే రూ.5లక్షలు, మృతి చెందిన భాధిత కుంటుంబ సభ్యులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియాను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి,మరిమల్ల,సర్పంచ్ తిమ్మయ్య పాల్గొన్నారు.